ONE click
ePaper
www.shanmukhavelugu.com

RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 228 — శుక్రవారం 28 ఆగస్టు 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

## వైకాపా పాలనలో ఒక్క రబీకీ పంటల బీమా లేదు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 27)




ఎల్‌నినోపై రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం అధికారులతో సమీక్షలు నిర్వహిస్తోందని.. వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై చర్చించామని వ్యవసాయశాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు వివరించారు. రైతులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుంటే.. వాస్తవాల్ని పక్కన పెట్టి రాజకీయ విమర్శలు చేయడం మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు తగదని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'ఉచిత పంటల బీమా అని ప్రచారం చేసిన జగన్ తన ఐదేళ్ల పాలనలో ఒక్క రబీ సీజన్‌కు కూడా పంటల బీమా పరిహారం ఇవ్వలేదు. ఖరీఫ్‌లోనూ మూడేళ్లు ప్రీమియం చెల్లించలేదు. ఇదేనా రైతుల పట్ల చిత్తశుద్ధి' అని నిలదీశారు. 'కూటమి ప్రభుత్వం వచ్చాక తక్కువ ప్రీమియంపైనే పంటల బీమా పథకాలు అందుబాటులోకి తెచ్చాం. తక్కువ నీటితో పండే పంటలను ప్రోత్సహించేలా ప్రణాళిక రూపొందించాం. ఎల్‌నినో ప్రభావంతో పంటలకు జరిగే నష్టాన్ని నివారించేందుకు రైతన్నా మీకోసం ▶2లో


## మంగళగిరిలో రూ.18 కోట్లతో మోడల్ రైతుబజార్: మంత్రి లోకేశ్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 27)

మంగళగిరి ప్రజలు, రైతుల అవసరాలకు అనుగుణంగా ఆధునిక హంగులతో మోడల్ రైతు బజార్ ఏర్పాటుకు మంత్రి నారా లోకేశ్ గురువారం శంకుస్థాపన చేశారు. నిడమర్రు రైల్వే గేట్ సమీపంలో అరబిందో ఫార్మా ట్రస్ట్ సీఎస్ఆర్ నిధులు రూ.18 కోట్లతో 5.90 ఎకరాల్లో రిటైల్, హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ నిర్మితం కానుంది. మొత్తం 71,925 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించే ఈ మార్కెట్‌లో 102 కూరగాయల స్టాళ్లు, పండ్లు, పూల విక్రయాలకు 54 స్టాళ్లు, ఇతర వస్తువులకు 60 షాపులు రానున్నాయి. హోల్‌సేల్ మార్కెట్‌లో 18 అన్‌లోడింగ్ ప్లాట్‌ఫామ్‌లు, 23 కూరగాయల షాపులతో పాటు కోల్డ్ స్టోరేజీ, వెజిటబుల్ వాష్ ఏరియా, ▶2లో

## జనవరి 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని'





### వైద్య సేవల్లో ఏపీని ఇతర రాష్ట్రాలు అనుసరించేలా అమలు: చంద్రబాబు

సంజీవని ప్రాజెక్టుపై మంత్రి సత్యకుమార్, ఉన్నతాధికారులతో సమీక్షిస్తున్న సీఎం చంద్రబాబు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 27)

రాష్ట్రంలో ప్రతి కుటుంబం విద్య, వైద్యానికే అత్యధికంగా ఖర్చు పెట్టాల్సి వస్తోందని.. ఈ వ్యయాన్ని తగ్గించేందుకే సంజీవని లాంటి కార్యక్రమాలు తీసుకొస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలకు నిర్దేశించిన 'సంజీవని' ప్రాజెక్టును జనవరి 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో సీఎం బుధవారం సమీక్షించారు. 'కుప్పం నియోజకవర్గం సహా చిత్తూరు జిల్లాల్లో ఇప్పటికే సంజీవని ప్రాజెక్ట్ అమలుతో ఉత్తమ ఫలితాలు వస్తున్నాయి. దీన్ని రాష్ట్రమంతా ▶2లో

## మా పథకాలు ఫలించే అప్పట్లో స్థానిక ఎన్నికల్లో సత్ఫలితాలు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 27)

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోలీసులను పెట్టి బుల్డోజ్ చేయడంలాంటివి ప్రజాస్వామ్యంలో ఎప్పుడూ మంచి చేయవని మాజీ ముఖ్యమంత్రి జగన్ అన్నారు. 'మా హయాంలో స్థానిక సంస్థల ఎన్నికలు మా బటన్‌ల మీద జరిగాయి. బటన్ నొక్కి, ప్రతి హామీని నెరవేర్చగలిగాం కాబట్టి ఆ రకమైన ఫలితాలు వచ్చాయి. అయితే స్థానిక ఎన్నికల్లో గెలుపోటములతో తర్వాత జరిగే సాధారణ ఎన్నికల్లో తేడా రాదు. ఇప్పుడున్న పోలీసు వ్యవస్థలో ఎన్నికలు నిష్పక్షపాతంగా జరుగుతాయనేది ప్రశ్నార్థకమే' అని పేర్కొన్నారు. బుధవారం జగన్ తన క్యాంపు కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. వెలిగొండ ప్రాజెక్టులో పనులు చేసింది తాను.. తన తండ్రి రాజశేఖరరెడ్డి మాత్రమేనన్నారు. చంద్రబాబు ఎంత పనిచేశారో ఆయన్ను ఆయనే ప్రశ్నించుకోవాలని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉన్నప్పటికీ చంద్రబాబు.. కంటింజెన్సీ ప్రణాళికను ఎందుకు రూపొందించలేదని ప్రశ్నించారు.

### బీసీలకు న్యాయం జరిగింది నా పాలనలోనే..

రాష్ట్రంలో బీసీలకు న్యాయం జరిగింది తన పాలనలోనే అని జగన్ చెప్పారు. 'లిక్కర్ రవాణాకు జిల్లాస్థాయిలో టెండర్లు జరుగుతాయి. వాటి విలువ ఎంత ఉంటుంది, దానికే కారుమూరి



నాగేశ్వరరావు, ఆయన కుమారుడు సునీల్‌ను అన్యాయంగా అరెస్టు చేశారు' అని ఆరోపించారు. బీసీల పట్ల ప్రేమ ఉంటే చంద్రబాబు ఇలా చేస్తారా అని ప్రశ్నించారు.

### రాయలసీమకు నీరెలా ఇస్తారు?

'శ్రీశైలం ప్రాజెక్టులో 879.50 అడుగుల వరకు నీళ్లొచ్చినా.. పోతిరెడ్డిపాడు ద్వారా రాయలసీమ ప్రాజెక్టులకు నీరివ్వడానికి చంద్రబాబుకు మనసు రాలేదు. అటు తెలంగాణ, ఇటు ఆంధ్ర విద్యుత్పత్తి కోసం నీటిని వాడేస్తున్నాయి. ఇలాగైతే మూడు వారాల్లోనే నీటిమట్టం 854 అడుగుల దిగువకు పోతుంది. అప్పుడు రాయలసీమకు నీరెలా ఇవ్వగలరు? ▶2లో

## ప్రపంచమంతా గొప్పగా చెప్పుకొనేలా ఏపీలో సరికొత్త నమూనా సృష్టిస్తాం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 27)

ప్రపంచమంతా గొప్పగా చెప్పుకొనేలా రాష్ట్రంలో ఓ నమూనాను సృష్టించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పెట్టుబడుల ఆకర్షణకు 3ఎస్ (స్పీడ్, సర్వీస్, స్టెబిలిటీ) అనే మంత్రాన్ని అనుసరిస్తున్నట్లు తెలిపారు. వేగవంతమైన నిర్ణయాలు, పారిశ్రామికవేత్తల్లో నమ్మకం పెంచడం, స్థిరమైన విధానాల రూపకల్పన ద్వారా ఏపీని ప్రత్యేకంగా నిలబెడుతున్నామన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాల్ని తెలియజేస్తూ పారిశ్రామికవేత్తలతో తానే స్వయంగా మాట్లాడుతున్నానని..ప్రతి శనివారం రాత్రి వారికి వ్యక్తిగతంగా మెసేజ్‌లు పంపుతున్నానని తెలిపారు. పెట్టుబడిదారులు కోరుకునేది ఇదేనని స్పష్టం చేశారు. ముంబయిలో ఫార్చ్యూన్ ఇండియా 40 అండర్ 40 అవార్డుల ప్రదానోత్సవంలో కేంద్ర ఆహారశుద్ధిశాఖ మంత్రి చిరాగ్ పాసవాన్‌తో కలిసి నారా లోకేశ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దేశంలో డెయిరీ వాల్యూ యాడెడ్ ఉత్పత్తుల్లో ప్రత్యేకత సాధించిన హెరిటేజ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రాహ్మణికి చిరాగ్ పాసవాన్ అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఇంటరాక్టివ్ సెషన్‌లో లోకేశ్ మాట్లాడారు. ఆర్‌పీఎస్‌జీ గ్రూప్ వైస్ ఛైర్మన్ శాశ్వత్ గోయెంకా అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలిచ్చారు.

సీబీఎన్ ఒక బ్రాండ్ : పెట్టుబడుల ఆకర్షణలో ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టడానికి సీబీఎన్ (చంద్రబాబు) ▶2లో

## బీసీ రిజర్వేషన్లపై జగన్‌ది తప్పుడు ప్రచారం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 27)

వెన్నుపోటు, విశ్వాసఘాతుకం అంటూ ఇతరులకు నీతులు చెబుతున్న జగన్.. వెన్నుపోటు రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనమని మంత్రి సత్యకుమార్ ధ్వజమెత్తారు. 'బీసీ రిజర్వేషన్ల విషయంలో జగన్ చేస్తున్న ప్రచారం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమే. వైకాపా ప్రభుత్వం తీసుకొచ్చిన రిజర్వేషన్ నిర్ణయం న్యాయపరమైన చిక్కుల్లో పడిన విషయాన్ని ప్రజలు మర్చిపోలేదు. కూటమి ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లను చట్టబద్ధంగా,



న్యాయపరంగా నిలబడేలా చర్యలు తీసుకుంటోంది. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి కళ్ల ముందు కనబడుతుండడంతో జగన్‌లో ఆందోళన మొదలయ్యింది. జగన్ పాలనలో మాదిరిగా కాకుండా కూటమి ప్రభుత్వ హయాంలో 2

## ఎల్‌నినోపై చర్చకెందుకు రాలేదు?

### జగన్‌పై మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 27)

వైకాపా అధినేత జగన్‌కు రైతుల మీద అంత ప్రేమే ఉంటే..అసెంబ్లీ సమావేశాలకు హాజరై ఎల్‌నినో పరిస్థితులపై చర్చలో ఎందుకు పాల్గొనలేదని ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర నిలదీశారు. వైకాపా ప్రభుత్వంలో అతివృష్టి, అనావృష్టి, తుపానుల వల్ల రైతాంగానికి రూ.20 వేల కోట్ల మేర నష్టం



వాటిల్లితే... కేవలం రూ.1,600 కోట్లు విదిల్చి చేతులు దులుపుకొన్న చరిత్ర జగన్‌దని మండిపడ్డారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో బుధవారం మంత్రి రవీంద్ర విలేకరులతో మాట్లాడారు. విపత్తులు, సంక్షోభాలు వచ్చినప్పుడు 2

## కరవుపై డ్రామాలు ఆపి వాస్తవాలు చూడండి: జగన్‌కు కాల్వ శ్రీనివాసులు హితవు

### రాయలసీమ కరవును అడ్డుపెట్టుకుని జగన్ రాజకీయం చేస్తున్నారన్న కాల్వ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 27)



రాయలసీమలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులను అడ్డం పెట్టుకుని వైసీపీ అధినేత జగన్ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు తీవ్రంగా విమర్శించారు. గురువారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. సీమ ప్రయోజనాలను ఏనాడూ పట్టించుకోని జగన్, ఇప్పుడు కరవుపై డ్రామాలు ఆడుతున్నారని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించాలని హితవు పలికారు.తమ ఐదేళ్ల పాలనలో రూ.12 లక్షల కోట్ల బడ్జెట్‌లో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు జగన్ ప్రభుత్వం కేవలం రూ.2,000 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని కాల్వ ఆరోపించారు. మరోవైపు, ▶2లో

## చైనా మౌనమే అసలు 'విపత్తు'.. నేపాల్ జలప్రళయం భారత్‌కు ఓ హెచ్చరిక..



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, ఆగస్టు 27)

హిమాలయ దేశం నేపాల్‌లో జలప్రళయం వెనుక సమాచార లోపం కూడా ఓ బలమైన కారణంగా కన్పిస్తోంది. మంచు చరియలు విరగడంతో టిబెట్ వైపు వరద సంభవించినట్లు చైనాకు ముందే తెలిసినా తమను హెచ్చరించలేదని నేపాల్ గగ్గోలు పెడుతోంది. ఇరు దేశాల మధ్య ఈ సమాచారమార్పిడికి అధికారిక ఒప్పందం లేకపోవడంతో నేపాల్‌ను బీజింగ్ ముందస్తుగా అప్రమత్తం చేయలేదనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే, చైనా విషయంలో ఇప్పుడు భారత్‌ను కూడా ఇలాంటి సమస్యే వేధిస్తోంది. బ్రహ్మపుత్ర నదిపై చైనా నిర్మిస్తోన్న భారీ డ్యామ్ తో మన ఈశాన్య రాష్ట్రాలకు కూడా నేపాల్ లాంటి ముప్పు పొంచి ఉందని మరోసారి నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### వరదలొచ్చాక చైనా మెసేజ్..

నేపాల్ కాలమానం ప్రకారం ఉదయం 8.15 గంటలకు టిబెట్‌లోని కెరుంగీ కౌంటీలో మెరుపు వరదలు సంభవించాయి. ఈ ఘటన జరిగిన దాదాపు 45 నిమిషాల తర్వాత నేపాల్‌కు వరద గురించి విషయం తెలిసింది. అంత సమయమున్నా చైనా అధికారులు నేపాల్‌ను అప్రమత్తం చేయలేదట. కెరుంగీ నుంచి భారీగా వరదలు నేపాల్ దిశగా పోటెత్తినట్లు కొంతమంది ▶2లో

## మొదటిపేజీ తరువాయి

# జనవరి 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని'

అమలు చేయాలి. డిజిటల్ హెల్త్ రికార్డులతో సంజీవని ప్రాజెక్టు పూర్తి స్థాయిలో అమలైతే వైద్య సేవల్లో అనూహ్య మార్పులు సాధించవచ్చు. ఆంధ్రప్రదేశ్‌ను ఇతర రాష్ట్రాలు అనుసరించేలా ఈ ప్రాజెక్టును విజయవంతంగా అమలు చేయాలి. ప్రాజెక్టులో అధికారిక భాగస్వామిగా ఉన్న టాటా ఎండీ సంస్థ వైద్యారోగ్య రంగంలో సరికొత్త ఆవిష్కరణలకు కృషి చేయాలి' అని సీఎం పేర్కొన్నారు.

సమర్థ సేవలందించని వారిని తొలగించే విధానం

ఆస్పత్రుల్లో శానిటేషన్ సహా వివిధ ఔట్‌సోర్సింగ్ సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. సమర్థంగా వైద్య సేవలు అందించని ఔట్ సోర్సింగ్ సర్వీస్ ప్రొవైడర్లను తొలిగించేలా ఒక విధానం తీసుకురావాలి' అని ఆదేశించారు.

రాష్ట్రవ్యాప్త విస్తరణకు 90 రోజుల ప్రణాళిక

కుప్పం, చిత్తూరు ప్రాంతాల్లో సంజీవని కార్యక్రమం ప్రయోగాత్మక అమలుతో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నట్లు అధికారులు చెప్పారు. 'సంజీవని కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు 90 రోజుల ప్రణాళిక సిద్ధం చేశాం. 28 జిల్లాల్లో వైద్య సిబ్బందికి శిక్షణ ఇస్తాం. చిత్తూరులో నమోదైన ఫలితాల ప్రకారం.. హైపర్‌టెన్షన్ కేసుల్లో 56% కేసులు నియంత్రణలోకి వచ్చినట్లు తేలింది. డయాబెటిస్ కేసుల్లో 16% తీవ్రత తగ్గాయి. ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సేవల వినియోగంలోనూ గణనీయమైన పెరుగుదల నమోదైంది. పౌరుల అభిప్రాయాలను తెలుసుకునేందుకు చేపట్టిన సర్వేలో 91% మంది సంజీవని సేవల అనంతరం తమ ఆరోగ్యంపై అవగాహన పెరిగిందని చెప్పారు' అని సీఎంకు వివరించారు. సమీక్షలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, కార్యదర్శి వీరపాండియన్, సంయుక్త కార్యదర్శి రోణంకి గోపాలకృష్ణ, టాటా ఎండీ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజల సెల్‌ఫోన్లకు హెల్త్ అప్డేట్స్

ప్రజల్లో విశ్వాసం పెంచేలా వైద్య సేవలు అందించాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. 'ప్రజల సెల్‌ఫోన్లకు నేరుగా హెల్త్ అప్డేట్స్ పంపించేలా వ్యవస్థను తీర్చిదిద్దాలి. ప్రెడిక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్, కాస్ట్ ఎఫెక్టివ్‌గా వైద్యసేవలు అందించాలి. ఆహారపు అలవాట్లు, ఆలోచనా విధానం మారేలా చూడాలి. హోమియోపతి, ఆయుర్వేద, యోగా, ప్రాణాయామం, అత్యాధునిక వైద్య విజ్ఞానాన్ని వినియోగించుకోవాలి. ఏఐ డాక్టర్ విస్తృతంగా వినియోగంలోకి తేవాలి. రోగుల సమాచారం భద్రపరచాలి. డ్యాష్ బోర్డు సిద్ధం చేయాలి' అని సూచించారు.

# మా పథకాలు ఫలించే అప్పట్లో స్థానిక ఎన్నికల్లో సత్ఫలితాలు

పులిచింతల బ్యాక్ వాటర్ నుంచి 8 టీఎంసీల నీటిని తరలించడానికి తెలంగాణలోని చింతలపాలెం మండలం పాత వెల్లటూరు వద్ద మహాత్మాగాంధీ ఎత్తిపోతలను, బుగ్గమాదారం వద్ద కృష్ణా నది నుంచి 2.5 టీఎంసీలు తరలించేందుకు రాజీవ్ ఎత్తిపోతలను తెలంగాణ అక్రమంగా నిర్మిస్తున్నా చంద్రబాబు ప్రశ్నించలేదు' అని ఆరోపించారు.తెలుగు చదవలేక అద్దంకి దగ్గర పోలీసుల వాహనంలో గంజాయి, లిక్కర్ దొరికిందంటూ.. ఆ కేసు ఎఫ్ఐఆర్‌లో ఏముందనేది జగన్ చదవబోయారు. తెలుగులో రాసిన పదాలను చదవలేక తడబడ్డారు. పక్కనున్న మాజీ మంత్రి కన్నబాబుకు ఇచ్చి చదివించారు.

## బీసీ రిజర్వేషన్లపై జగన్‌ది తప్పుడు ప్రచారం

ఎన్నికలు నిష్పక్షపాతంగా జరుగుతాయి' అని మంత్రి పేర్కొన్నారు.

రాష్ట్రంలో జాతీయ ఆరోగ్య మిషన్‌కు రూ.2,448 కోట్లు
మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

ఈనాడు, అమరావతి: రాష్ట్రంలో రూ.2,447.98 కోట్లతో జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కార్యక్రమాల అమలుకు 2026- 27 రాష్ట్ర వార్షిక ప్రణాళికకు కేంద్రం ఆమోదం తెలిపిందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ బుధవారం తెలిపారు. 'ఇందులో కేంద్ర వాటా రూ.1,468.79 కోట్లు, రాష్ట్ర వాటా రూ.979.19 కోట్లు. అత్యవసర వైద్యసేవల బలోపేతం, టెలి కన్సల్టేషన్ వ్యవస్థ విస్తరణ, మందులు, వ్యాక్సిన్లు, వైద్య పరికరాలు సమకూర్చేలా చర్యలు తీసుకుంటాం. ఈ నిధుల్లో అత్యధికంగా మానవ వనరులు, సిబ్బంది జీతాలకు రూ.1,008.50 కోట్లు కేటాయించాం. మందులు, వ్యాక్సిన్లు, రసాయనాలకు రూ.411.12 కోట్లను వస్తు గ్రాంట్ల రూపంలో కేంద్రం సమకూర్చనుంది' అని పేర్కొన్నారు.

## ఎల్‌నినోపై చర్చకెందుకు రాలేదు?

ఎలా ఎదుర్కోవాలో తెలిసిన విజన్ ఉన్న నాయకుడు సీఎం చంద్రబాబు అని అన్నారు. "2023లో 54 మండలాల్లో కరవొస్తే వైకాపా ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదు. అప్పట్లో అసెంబ్లీ వేదికగా పట్టిసీమ ప్రాజెక్టు పంపుల్ని కాటాకు వేయాలంటూ జగన్ అవహేళనగా మాట్లాడారు. ఇప్పుడు అదే పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు తాగు, సాగు నీరు అందించగలుగుతున్నాం" అని రవీంద్ర పేర్కొన్నారు.

కారుమూరిని అరెస్టు చేస్తే బీసీలపై దాడా?

"వైకాపా ప్రభుత్వంలో 300 మంది బీసీలను ఊచకోత కోసినప్పుడు, రూ.లక్ష కోట్ల బీసీ సబ్‌ప్లాన్ నిధుల్ని దారి మళ్లించినప్పుడు, వారి భూములు లాక్కున్నప్పుడు, అప్పట్లో మంత్రిగా పనిచేసిన చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణను మీ బాబాయ్ వైవీ సుబ్బారెడ్డి కాళ్ల దగ్గర కూర్చోబెట్టినప్పుడు.. ఎక్కడికి పోయారు" అని జగన్‌ను రవీంద్ర ప్రశ్నించారు. అప్పుడు గుర్తుకు రాని బీసీలు.. మద్యం రవాణాలో రూ.వందల కోట్లు దోచుకున్న మాజీమంత్రి కారుమూరి నాగేశ్వరరావును ఈడీ అరెస్టు చేస్తే గుర్తొచ్చారా అని దుయ్యబట్టారు.

## చైనా మౌనమే అసలు 'విపత్తు'.. నేపాల్ జలప్రళయం భారత్‌కు ఓ హెచ్చరిక..

స్థానికుల ద్వారా విపత్తు నిర్వహణ అధికారులకు సమాచారం వచ్చింది. దీంతో వీరు హుటాహుటిన చర్యలు చేపట్టేందుకు సిద్ధమవుతుండగా.. అప్పటికే వరద నేపాల్ జిల్లాలను ముంచెత్తింది. మధ్యాహ్నం ఒంటిగంటకు చైనా నుంచి నేపాల్‌కు సమాచారం అందింది. టిబెట్ వైపు నదిలో కొండచరియలు విరిగిపడటంతో.. భోటేకోషి, త్రిశూలి నదులకు ముప్పు ఏర్పడిందనేది దాని సారాంశం. టిబెట్‌లో వరదల గురించి బీజింగ్ ముందుగానే తెలిసినా.. ఆ విషయాన్ని చేరవేయకపోవడంతో పెను నష్టం వాటిల్లినట్లు నేపాల్ ఆరోపిస్తోంది. అయితే, ఈ విపత్తును చైనాను బాధ్యులను చేయలేమని, ఇరు దేశాల మధ్య ఆ ఒప్పందం లేదని నిపుణులు పేర్కొంటున్నారు.

నిర్లక్ష్యంగా స్పందించిన చైనా..

మెరుపు వరదల గురించి నేపాల్ నుంచి వస్తోన్న ఆరోపణలను చైనా తోసిపుచ్చింది. అవన్నీ తప్పుడు వార్తలని, ఇలాంటి ఆరోపణలు సహాయకచర్యలకు ఏమాత్రం ఉపయోగపడవని పేర్కొంది.

భారత్‌కూ 'మెగా' ముప్పు..

ఇప్పుడు భారత్‌కూ ఇలాంటి ముప్పే పొంచి ఉంది. దానిక్కారణం బ్రహ్మపుత్రపై చైనా నిర్మిస్తున్న భారీ డ్యామే. బీజింగ్‌తో మనకు నదీజల వివాద పరిష్కార ఒప్పందాలు, యంత్రాంగం లేవు. బ్రహ్మపుత్రలో ప్రవాహ హెచ్చుతగ్గులు, నీటి బాష్పీభవనం, వర్షపాతం వంటి సమాచారం ఇచ్చిపుచ్చుకోవడానికైతే ఒక అవగాహన ఒప్పందం ఉంది. దాన్ని అయిదేళ్లకు ఒకసారి పునరుద్ధరించవచ్చు. ఒకవేళ డ్యామ్ నిర్మాణం తర్వాత చైనా దాన్ని పునరుద్ధరించకపోతే.. భారత్‌కు పెను సమస్యగా మారుతుంది. దీనికి తోడు ఈ నిర్మాణం చేపట్టే ప్రాంతంలో ప్రకృతి విపత్తులకూ ఆస్కారం ఎక్కువే. అందువల్ల భవిష్యత్తులో ఈ నదిలో టిబెట్ వైపు ఏదైనా విపత్తు సంభవిస్తే.. చైనా దాన్ని భారత్‌కు చేరవేయకపోతే ఈశాన్య రాష్ట్రాలు వరదల్లో మునిగే ప్రమాదం ఉంది.

డ్యామ్ కింద 'ఫాల్ట్'..

బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో యార్లంగ్ జాంగ్బో అంటారు. ఈ నదిపైనే చైనా ఏకంగా 167 బిలియన్ డాలర్ల అంచనా వ్యయంతో భారీ జలవిద్యుత్తు ప్రాజెక్ట్ నిర్మిస్తోంది. ఇందుకోసం డ్యామ్ నిర్మాణం చేపడుతోంది. చైనా గతంలో నిర్మించిన ప్రపంచంలో అతిపెద్దదైన త్రీగోర్జెస్ డ్యామ్‌కన్నా ఇది మూడురెట్లు పెద్దది. బ్రహ్మపుత్ర నది 'గ్రేట్ బెండ్'గా పిలిచే భారీ వంపు ప్రాంతంలో నీరు రెండువేల మీటర్ల దిగువకు ప్రవహిస్తుంది. స్వల్పదూరంలో పైనుంచి పడటంవల్ల అక్కడ జల విద్యుత్తు ఉత్పత్తి ఎక్కువగా చేయొచ్చు. ఏటా 60వేల మెగావాట్ల విద్యుత్‌ను ఇది ఉత్పత్తి చేయగలదని చైనా చెబుతోంది. అయితే, ఈ నిర్మాణ ప్రాంతమే ఇప్పుడు భారత్‌కు సమస్యగా మారింది.

## కరవుపై డ్రామాలు ఆపి వాస్తవాలు చూడండి: జగన్‌కు కాల్వ శ్రీనివాసులు హితవు

2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం రూ.12,441 కోట్లు ఖర్చు చేసిందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం రెండేళ్లలో రూ.13,500 కోట్లకు పైగా ఖర్చు చేసిందని వివరించారు. ఈ బడ్జెట్‌లో మరో రూ.10,014 కోట్లు కేటాయించిందని వివరించారు.గత జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 365 ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 198 ప్రాజెక్టులను ప్రీ-క్లోజర్ చేస్తే, అందులో 102 ప్రాజెక్టులు ఒక్క రాయలసీమలోనే ఉన్నాయని కాల్వ శ్రీనివాసులు గుర్తుచేశారు. హంద్రీనీవా విస్తరణ, వేదవతి, గుండ్రేవులు, హెచ్‌ఎల్‌సీ కాలువ ఆధునికీకరణ వంటి కీలక ప్రాజెక్టులను రద్దు చేసి జగన్ రాయలసీమకు తీరని ద్రోహం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హంద్రీనీవాకు ఇప్పటికే రూ.3,850 కోట్లు ఖర్చు చేసిందని, ఈ ఏడాది మరో రూ.1,180 కోట్లు కేటాయించామని తెలిపారు. జగన్ రద్దు చేసిన మడకశిర బ్రాంచ్ కెనాల్ పనులను తిరిగి ప్రారంభించామని స్పష్టం చేశారు.

ప్రస్తుత కరవు ప్రపంచవ్యాప్త సమస్య అని, ఎల్‌నినో ప్రభావంతో దేశంలోని 12 రాష్ట్రాల్లోని 315 జిల్లాల్లో తీవ్ర పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. కృష్ణా జలాల విషయంలోనూ జగన్ ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నారని, 'తెలంగాణ నీళ్లు తోడేస్తుంటే బాబు మౌనం' అని సాక్షిలో, 'కృష్ణా జలాల్లో ఏపీ దోపిడి' అని నమస్తే తెలంగాణలో పరస్పర విరుద్ధ కథనాలతో ప్రాంతాల మధ్య చిచ్చుపెడుతున్నారని ఆరోపించారు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు నిబంధనల ప్రకారమే నీటి కేటాయింపులు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. చంద్రబాబు సమర్థ నీటి నిర్వహణ వల్లే గత ఏడాది నీటిని నిల్వ చేసుకుని ఈరోజు కొంత వెసులుబాటు కలిగిందని, 2027 జూలై వరకు తాగునీటి అవసరాలకు నీటిని నిల్వ చేస్తున్నామని తెలిపారు. ఈ కష్టకాలంలో రాజకీయాలు మాని, రైతులకు, ప్రజలకు అండగా నిలవాలని జగన్‌కు హితవు పలికారు.

## ప్రపంచమంతా గొప్పగా చెప్పుకొనేలా ఏపీలో సరికొత్త నమూనా సృష్టిస్తాం

అనే బ్రాండ్ మరో కారణమని లోకేశ్ అన్నారు. "ముఖ్యమంత్రి చంద్రబాబుకు అద్భుతమైన ట్రాక్ రికార్డు ఉంది. అలాంటి ముఖ్యమంత్రి వల్ల మా పని సగం సులభమవుతోంది. మిగతా సగం నేను పూర్తి చేసి ఒప్పందాన్ని ఖరారు చేస్తున్నాం. మా భాగస్వామ్యం ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేకంగా నిలబెట్టింది" అని లోకేశ్ తెలిపారు.

విధానాలు కొనసాగుతాయి

"వ్యాపార సంస్థలు ప్రభుత్వ విధానాల్లో స్థిరత్వాన్ని కోరుకుంటాయి. దాన్ని మేం అందిస్తున్నాం. ప్రభుత్వాలు వస్తాయి...పోతాయి. కానీ పెట్టుబడిదారులు కోరుకునేది స్థిరమైన పాలసీలు. ప్రభుత్వాలు మారొచ్చు. కానీ మా విధానాలు మాత్రం కొనసాగుతాయి" అని లోకేశ్ అన్నారు. "తండ్రితో కలిసి పనిచేస్తున్న చాలా సందర్భాల్లో ఇద్దరి మధ్య అభిప్రాయ భేదాలు వస్తాయి. కానీ కుటుంబ వ్యాపారాల్లో ఉన్న యువత కంఫర్ట్ జోన్ నుంచి బయటకు రావాలి. కొత్త రంగాలు, వ్యాపారాలు, పరిశోధనల్లో పెట్టుబడులు పెట్టాలి" అని లోకేశ్ అన్నారు.

రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిందిగా అక్కడున్న పారిశ్రామికవేత్తల్ని లోకేశ్ కోరారు. "నేను మీకు ఆంధ్రప్రదేశ్ అనే గొప్ప వేదికను అందిస్తున్నాను. రాష్ట్రాన్ని మరింత మెరుగ్గా తీర్చిదిద్దడానికి మీ అభిప్రాయాలు స్వీకరించడానికి, మీతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాను" అని లోకేశ్ పేర్కొన్నారు.

## వైకాపా పాలనలో ఒక్క రబీకీ పంటల బీమా లేదు

కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నాం' అని తెలిపారు. 'సాధారణంతో పోలిస్తే ఖరీఫ్‌లో 51% లోటు వర్షపాతం నెలకొంది. ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక అమలు వల్లే వర్షాభావ పరిస్థితుల్లోనూ పప్పుధాన్యాల సాగులో 23.6% వృద్ధి నమోదైంది. పత్తి సాగు స్వల్పంగా పెరిగింది' అని వివరించారు. 'ఎల్‌నినో నేపథ్యంలో నాలుగు అంచెల ప్రణాళిక రూపొందించాం. 40.48 లక్షల ఎకరాలకు పంటల బీమా చేశారు. బీమా విస్తీర్ణంలో ఏపీ దేశంలోనే ఐదోస్థానంలో నిలిచింది' అని వ్యవసాయశాఖ డైరెక్టర్ మనజీర్ జిలాని సమూన్ ఒక ప్రకటనలో వివరించారు.

## మంగళగిరిలో రూ.18 కోట్లతో మోడల్ రైతుబజార్: మంత్రి లోకేశ్

క్యాంటీన్, మరుగుదొడ్లు, పార్కింగ్ వంటి సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. రైతులు తమ ఉత్పత్తులను సులభంగా విక్రయించుకునేలా, వినియోగదారులకు నాణ్యమైన కూరగాయలు, పండ్లు అందుబాటులో ఉండేలా మార్కెట్‌ను తీర్చిదిద్దనున్నారు. సరకుల రవాణా వాహనాలతోపాటు టూవీలర్, ఫోర్ వీలర్లకు ప్రత్యేక పార్కింగ్ సౌకర్యం కల్పించనున్నారు.

# అనకాపల్లి పంచధారల కొండలపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం : 'నో మైనింగ్ జోన్'గా ప్రకటన

**మైనింగ్ వల్ల పంచధారల కొండకు ముప్పు వాటిల్లుతోందంటూ పెద్ద ఎత్తున అభ్యంతరాలు**
**పురాతన క్షేత్రమైన శ్రీ ఉమా ధర్మలింగేశ్వర స్వామి దేవాలయం దెబ్బతింటుందని ఆందోళన**
**ఆ ప్రాంతంలో తవ్వకాలు జరపకుండా నిషేధం విధించిన ప్రభుత్వం**



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 27) పర్యావరణ పరిరక్షణ, చారిత్రక సంపద రక్షణే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక చారిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకుంది. అనకాపల్లి జిల్లాలోని ఆధ్యాత్మిక, చారిత్రక ప్రాధాన్యత కలిగిన పంచధారల కొండల ప్రాంతాన్ని అధికారికంగా 'నో మైనింగ్ జోన్'గా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ కొండల పరిసరాల్లో ఎలాంటి తవ్వకాలు, క్వారీ పనులకు ఆస్కారం లేకుండా పూర్తి నిషేధం అమలులోకి వచ్చింది. ఈ ప్రాంతంలో మైనింగ్ తవ్వకాల వల్ల జీవవైవిధ్యంతో పాటు ప్రసిద్ధ పురాతన క్షేత్రమైన శ్రీ ఉమా ధర్మలింగేశ్వర స్వామి దేవాలయానికి, అక్కడి సహజ సిద్ధమైన పుణ్యతీర్థ జలధారలకు తీవ్ర ముప్పు వాటిల్లుతోందని స్థానిక ప్రజలు, పర్యావరణవేత్తల నుంచి పెద్ద ఎత్తున అభ్యంతరాలు, ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రత్యేక విచారణకు ఆదేశించింది. తవ్వకాల వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతినడమే కాకుండా చారిత్రక కట్టడాలకు హాని జరుగుతోందని నిర్ధారించిన అధికారులు మైనింగ్ పనులను అడ్డుకున్నారు.ప్రకృతి వనరులను కాపాడడంలో భాగంగా ఆ ప్రాంతంలో గతంలో మంజూరు చేసిన సుమారు 2.153 హెక్టార్ల క్వారీ లీజు అనుమతులను ప్రభుత్వం తక్షణమే రద్దు చేసింది. కొండల సహజ రూపురేఖలు, జీవవైవిధ్యం దెబ్బతినకుండా ఉండేందుకు ప్రభుత్వం తీసుకున్న ఈ సంచలన నిర్ణయం పట్ల స్థానిక భక్తులు, పర్యావరణ ప్రేమికులు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.


# జగన్ హయాంలో సాగునీటి ప్రాజెక్టుల ధ్వంసం అచ్చెన్నాయుడు

**పోలవరం పనులను జగన్ నిర్లక్ష్యం చేశారన్న అచ్చెన్నాయుడు**
**ఆ ప్రాజెక్టును గోదావరి జలాల్లో ముంచేశారని మండిపాటు**
**గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టును ప్రారంభిస్తామని వెల్లడి**

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 27)

వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులను సర్వనాశనం చేశారని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ పోలవరం పనులను నిర్లక్ష్యం చేయకుండా కొనసాగించి ఉంటే రాష్ట్రంలో ఎల్ నినో పరిస్థితులు వచ్చినా రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండేది కాదని వ్యాఖ్యానించారు.టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హంద్రీనీవా ప్రాజెక్టుపై 16 నెలల్లోనే రూ.3,500 కోట్లు ఖర్చు చేసి కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు సాగునీరు అందించామని అచ్చెన్నాయుడు తెలిపారు. గతంలో 74 శాతం మేర పూర్తయిన పోలవరం ప్రాజెక్ట్‌ను వైసీపీ ప్రభుత్వం రాగానే ఒక ఏడాది పాటు నిరంతరాయంగా పూర్తి చేసి ఉంటే ఇక్కట్లన్నీ తీరేవని, కానీ ఆ ప్రాజెక్టును గోదావరి వరదల్లో ముంచేసి నాశనం చేశారని మండిపడ్డారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం తిరిగి పోలవరాన్ని గాడిలో పెట్టిందని, వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్ట్‌ను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని స్పష్టం చేశారు.అలాగే, 1995లో వెలిగొండ ప్రాజెక్ట్‌కు చంద్రబాబు శంకుస్థాపన చేశారని... ఇప్పుడు ప్రాజెక్ట్‌ను ఆయనే పూర్తి చేసి, జాతికి అంకితం చేయబోతున్నారని చెప్పారు. గతంలో తొండలు కూడా గుడ్లు పెట్టని రాతి నేలల్లో వెలిగొండను నిర్మించామని, పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలు త్వరలోనే ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని తాకబోతున్నాయని వెల్లడించారు.




ప్రకాశం

మార్కాపురం

బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
28.0826 శుక్రవారం


## రాష్ట్రమంత్రి నారా లోకేష్ పర్యటనలో ఎలాంటి లోపాలు ఉండకూడదు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 27)

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ శుక్రవారం ఒంగోలు నగర పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లు చేయటంలో ఎలాంటి లోపాలు ఉండకూడదని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు స్పష్టం చేశారు. గురువారం ఆయన ఎమ్మెల్సీ మంతెన వెంకట సత్యనారాయణ రాజు, ఒంగోలు, కనిగిరి, గోపాలపురం ఎమ్మెల్యేలు దామచర్ల సత్యనారాయణ, ఉగ్ర నరసింహారెడ్డి, మద్దిపాటి వెంకటరాజు, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ, తదితరులతో కలిసి వీటిని పరిశీలించారు. ముందుగా కిమ్స్ ఆసుపత్రి జంక్షన్ లో సర్వీస్ రోడ్డు వెంట చేపట్టిన సుందరీకరణ పనులను పరిశీలించి, నగరానికి చెందిన 20 మంది ప్రముఖుల విగ్రహాలను లోకేష్ ఆవిష్కరిస్తారు. అనంతరం రంగారాయుడు చెరువు వద్ద అమృత్ - 2 పథకంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన పైలాన్ ఆవిష్కరిస్తారు. ఈ దృష్ట్యా సంబంధిత పనులను పూర్తి చేయడం, మంత్రి లోకేష్ చేత వీటిని ఆవిష్కరించడం లక్ష్యంగా అధికారులు ఏర్పాట్లు చేశారు. కలెక్టర్ తో పాటు ప్రజాప్రతినిధులు వీటిని పరిశీలించారు. కాగా, వీటికి ముందుగా నాగులప్పలపాడు మండలం మద్దిరాలపాడు ▶4లో

# పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు ముంపు గ్రామాల్లో కలెక్టర్ పర్యటన

నిర్వాసితులందరికీ న్యాయం చేయడానికి ప్రభుత్వం ఉందని భరోసా

పునరావాస కాలనీలలో సకల సదుపాయాలు కల్పించాం

నిర్వాసితుల త్యాగనిరతిని రాష్ట్రం ఎప్పటికీ మర్చిపోదని పునరుద్ఘాటన



(షణ్ముఖ వెలుగు, స్టాఫ్ రిపోర్టర్ మార్కాపురం, ఆగస్టు 27)

పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు ముంపు గ్రామాల్లోని గొట్టిపడియ, అక్కచెరువు తాండాలను జిల్లా స్థాయి అధికారులందరితో కలసి సందర్శించి, క్షేత్రస్థాయిలో పరిస్థితులను జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత, జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు పరిశీలించారు. ముందుగా గొట్టిపడియ గ్రామంలో పర్యటించి అక్కడి నిర్వాసితుల సమస్యలను తెలుసుకున్నారు. పరిహారం పంపిణీ పరిస్థితి పై ఆరా తీశారు. ఇప్పటికే అత్యధికులకు నష్టపరిహారం అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందుతుందని భరోసా కల్పించారు. గ్రామంలో అర్హులైన అందరికీ న్యాయం చేసేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటోందని కలెక్టర్ వారికి భరోసానిచ్చారు.



గ్రామస్తులందరూ ధైర్యంగా ఉండాలని పునరావాసం, బంగారు భవిష్యత్తుకు ప్రభుత్వం చేయూతనిస్తుందని పేర్కొన్నారు. ఈ నెల 31 వ తేది నీటి విడుదలకు ముందే పునరావాస గ్రామాల ప్రజలందరికీ పరిహారం అందుతుందని వ్యాఖ్యానించారు. ఇప్పటికే పునరావాస కాలనీల్లో సకల మౌలిక వసతులు పూర్తి చేశామని, అదే విధంగా పట్టాలు కూడా అందజేస్తున్నామని తెలియజేశారు. పునరావాస కాలానీల్లో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ఓవర్ హెడ్ నీటి ట్యాంకులు, డ్రైనేజీ కాలువలు, ▶4లో

## వెలుగొండ ప్రాజెక్టు ప్రదాత చంద్రబాబు నాయుడుకి ఈ ప్రాంత ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి



(షణ్ముఖ వెలుగు, స్టాఫ్ రిపోర్టర్ మార్కాపురం, ఆగస్టు 27)

వెలుగొండ ప్రాజెక్టుకు ఈనెల 31వ తేదీ నీటి విడుదల సందర్భంగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుండి కృతజ్ఞతగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం మార్కాపురం పట్టణంలోని దోర్నాల బస్టాండ్ సెంటర్ నుండి నాయుడు బజార్, అమ్మవారి శాల, గడియార స్తంభం సెంటర్, దోర్నాల బస్టాండ్ వరకు మహిలు మరియు విద్యార్థుల ఆధ్వర్యంలో కోలాటం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 31వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రాజెక్టు ప్రారంభించి జల హారతి ఇవ్వనున్నారని ఈ సందర్భంగా ఈ ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొని ఉందని ప్రజలు లేనంత సంతోషంగా ఉన్నారని అందుకే మొన్న మార్కాపురం పట్టణంలో భారీ ట్రాక్టర్ల ర్యాలీ, నిన్న భారీ బైక్ ర్యాలీ, ఈరోజు మహిళల ఆధ్వర్యంలో వినూత్న కోలాటం కార్యక్రమం నిర్వహిస్తున్నామని వెలుగొండ ప్రాజెక్టు నీటి విడుదలకు ఎటువంటి ఆటంకాలు రాకుండా రేపు మహిళల ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి ఆలయం నుండి కాలేజీ రోడ్లో ఉన్న గంగమ్మ తల్లి ఆలయం వరకు మహిళలు కలశాలతో వెళ్లి గంగమ్మకు అభిషేకం చేయనున్నారని దీనికి మహిళలందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహిళలు, విద్యార్థులు ప్రదర్శించిన కోలాటం అందర్నీ అలరించింది. ▶4లో

## అంగరంగ వైభవంగా మెట్టు వారి వివాహ మహోత్సవ వేడుక



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 27)

మాజీ జెడ్పిటిసి మెట్టు వెంకటరెడ్డి, రమణమ్మల కుమారుడు మెట్టు అర్జున్ రెడ్డి, వెంకట సారిక రెడ్డి వివాహ మహోత్సవ వేడుకలు పట్టణంలోని సాయి బాలాజీ కళ్యాణ మండపంలో గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ మహోత్సవ వేడుకల్లో మాజీ మంత్రి, జిల్లా జనసేన నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి, పొదిలి మండలం జనసేన నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు హాజరై నూతన వధూవరులు అర్జున్ రెడ్డి, వెంకట సారిక రెడ్డిలను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా బాలినేని శ్రీనివాస్ రెడ్డి, మార్కాపురం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, మాజీ డిఆర్సిసి మెంబర్ ఎం.ఎన్.రెడ్డి, శ్రావణి వెంకటేశ్వర్లు లను మెట్టు వెంకటరెడ్డి, రమణమ్మలు ఘన స్వాగతం పలికారు. ▶4లో

## వైసిపి నాయకులు వెలుగొండ ప్రాజెక్టు విషయంలో ప్రజలను వంచించారు



మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 27)

వైసీపీ నాయకులు వెలిగొండ ప్రాజెక్టు విషయంలో ఈ ప్రాంత ప్రజలను వంచించారని మార్కాపురం ఎమ్మెల్యే కందుల 4లో




షణ్ముఖ
# వెలుగు
ePaper
www.shanmukhavelugu.com






## రాష్ట్రమంత్రి నారా లోకేష్ పర్యటనలో ఎలాంటి లోపాలు ఉండకూడదు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

వద్ద ర్యాడిసన్ హోటల్ నిర్మాణానికి భూమి పూజ, చివర్లో ఒంగోలులో కార్యకర్తల సమావేశంలోనూ మంత్రి లోకేష్ పాల్గొంటారని ఆయన కార్యాలయం తెలిపింది. అధికారిక కార్యక్రమాల ఏర్పాట్ల పరిశీలనలో ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకట కృష్ణయ్య, మున్సిపల్ ఇంజనీర్ యేసయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నేపాల్ వరదలు.. ఏపీ యాత్రికుల ఆచూకీపై మంత్రి లోకేశ్ సమీక్ష



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 27)

నేపాల్ వరదల్లో చిక్కుకున్న ఏపీ యాత్రికుల క్షేమ సమాచారంపై మంత్రి నారా లోకేశ్ సమీక్షించారు. నేపాల్ వరదల్లో చిక్కుకున్న ఏడుగురు ఏపీ యాత్రికుల పరిస్థితిపై ఆరా తీయగా.. నలుగురు సురక్షితంగా ఉన్నారని, మరో ముగ్గురి ఆచూకీ ఇంకా లభ్యం కాలేదని దిల్లీలోని ఏపీ భవన్ అధికారులు లోకేశ్‌కు వివరించారు. కుప్పం ప్రాంతానికి చెందిన బాల సుబ్రహ్మణ్యం, ఈషా ఫౌండేషన్ గ్రూప్‌నకు చెందిన శశికుమార్, రాజ్యలక్ష్మి ఆచూకీ లభ్యం కాలేదని తెలిపారు. గల్లంతైన ముగ్గురి ఆచూకీ వీలైనంత త్వరగా గుర్తించేందుకు కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరపాలని లోకేశ్ ఆదేశించారు.

చైనాలోని గైరోంగ్ ఎంబసీ వద్ద ఈషా ఫౌండేషన్ సభ్యుడు శశికుమార్ చివరిసారిగా కనిపించినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు కైలాస మానస సరోవర యాత్రకు వెళ్లి వరదల్లో చిక్కుకున్న కర్నూలు జిల్లాకు చెందిన భాస్కరశాస్త్రితో పాటు మరో ముగ్గురు సురక్షితంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. సురక్షితంగా ఉన్న యాత్రికులను వెంటనే తరలించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. యాత్రికుల భద్రతపై భారత రాయబార కార్యాలయం, చైనా, నేపాల్ ఎంబసీలు, గైరోంగ్ ఇమిగ్రేషన్ సెంటర్, ఈషా ఫౌండేషన్ సంస్థలతో నిరంతరం సమన్వయం కొనసాగించాలని సూచించారు. లోకేశ్ ఆదేశాల మేరకు నేపాల్‌లో చిక్కుకున్న యాత్రికులు, మానస సరోవర యాత్రకు వెళ్లిన ఏపీ వాసుల సమాచారాన్ని ఆర్టీజీఎస్ అధికారులు ఎప్పటికప్పుడు సేకరిస్తున్నారు. ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి పరిస్థితిని ఐటీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.




## వెలుగొండ ప్రాజెక్టు ప్రదాత చంద్రబాబు నాయుడుకి ఈ ప్రాంత ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి

## అంగరంగ వైభవంగా మెట్టు వారి వివాహ మహోత్సవ వేడుక



## వైసిపి నాయకులు వెలుగొండ ప్రాజెక్టు విషయంలో ప్రజలను వంచించారు

నారాయణరెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం రాత్రి మండలంలోని గోగులదిన్నె గ్రామంలో గ్రామ ప్రజలు నిర్వహించిన వెలుగొండ ప్రాజెక్ట్ నీటి విడుదల కృతజ్ఞత కార్యక్రమంలో వెలుగొండ ప్రాజెక్టు నీటి విడుదలకు ఎటువంటి ఆటంకాలు రాకుండా నీటి విడుదల జరగాలని గ్రామంలోని రామాలయంలో జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రామంలో ఈ సందర్భంగా ప్రత్యేక కోలాటా నృత్య ప్రదర్శన కళాకారులు ప్రదర్శించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టు నీటి విడుదలతో ఈ ప్రాంతా రూపు రేఖలు మారబోతున్నాయని, హార్టికల్చర్ హబ్ ద్వారా రైతులు లక్షాధికారులు కాబోతున్నారని, దీని ద్వారా రైతు కూలీలు కూడా లబ్ధి పొందుతారని, వెలుగొండ ప్రాజెక్టుతో అన్ని వర్గాలు లబ్ధి పొంది ఈ ప్రాంత రూపు రేఖలు మారబోతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా రామాలయంలో 101 కొబ్బరికాయలు కొట్టి నియోజకవర్గ ప్రజలు బాగుండాలని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు, గ్రామ రైతులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు ముంపు గ్రామాల్లో కలెక్టర్ పర్యటన




విద్యుత్ లైన్‌లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హాల్, సిసి రోడ్లు, వీధిలైట్లు తదితర వసతుల ఏర్పాటు పూర్తి చేశామన్నారు. ఈ సందర్భంగా గొట్టిపడియ, అక్క చెరువు తండాల్లో కొంతమందికి ఇళ్ల పట్టాలు అందజేశారు.

11 ముంపు గ్రామాల ప్రజల త్యాగనిరతిని రాష్ట్రం ఎప్పటికీ మర్చిపోదని, వారి త్యాగం చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతుందని స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి ముంపు గ్రామాల ప్రజలు చేసిన సేవకు యావత్ ప్రజానీకం ఎప్పటికీ రుణపడి ఉంటుందన్నారు. ప్రభుత్వం కల్పించిన పునరావాస ఏర్పాట్లకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి, జిల్లా మైనింగ్ అధికారి రవి ప్రసాద్, డ్వామా పీడీ సువార్త, ఐసిడీఎస్ ఇంఛార్జ్ పీడీ పద్మావతి, డీఎస్ వో అంకయ్య, ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఓడలరేవు మత్స్యకారులు సురక్షితం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 27)

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవు జెట్టీ నుంచి ఈ నెల 3న సముద్రంలో వేటకు వెళ్లి ఆచూకీ లేకుండాపోయిన ఏడుగురు మత్స్యకారులు సురక్షితంగా తీరానికి చేరారు. బుధవారం ఉదయం 11.45 గంటలకు పశ్చిమబెంగాల్ తీరంలోని దిగా ప్రాంతానికి కోల్‌కతా బోటు సాయంతో చేరారు. ఈ సమాచారం అందుకున్న వారి కుటుంబసభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### అసలేమైంది..?

ఓడలరేవు జెట్టీ నుంచి కొమరగరిపట్నానికి చెందిన రామకృష్ణవర్మకు చెందిన బోటులో ఆయనతోపాటు ఓడలరేవుకు చెందిన కొల్లాటి శ్రీనుబాబు, ఏసుదాసు, పాలెపు శాంతారావు, కర్రి రాముడు, పశువుల్లంకకు చెందిన కాటాడి సతీష్‌కుమార్, కాకినాడ జిల్లాకు చెందిన సంగాడి తాతారావు ఈ నెల 3న సముద్రంలోకి వేటకు వెళ్లారు. 4వ తేదీ ఉదయం 12గంటలకు బోటు క్లచ్‌ప్లేట్లు పాడయ్యాయి. వాటిని అమర్చాక ఇంజిన్ గేర్‌బాక్సు పాడైంది. 5న దాన్ని సరిచేసుకుని తిరుగుముఖం పట్టారు. 50 నాటికల్ మైళ్ల దూరం వచ్చేసరికి ఇంజిన్ పూర్తిగా పాడైంది. సమీపంలో ఏ బోటూ లేకపోవడంతో గాలుల తీవ్రతకు పశ్చిమబెంగాల్ వైపు వెళ్లారు. ఎండ, వాన, ఆకలిని తట్టుకుని అలా కొనసాగిన వీరు బుధవారం ఉదయం పశ్చిమబెంగాల్ పరిధిలోని దిగా ప్రాంతానికి చేరుకోగా అక్కడ కనిపించిన ఓ బోటు సాయంతో తీరానికి చేరుకున్నారు.వీరి ఆచూకీ కోసం నేవీ, కోస్ట్‌గార్డ్, సెంట్రల్ మెరైన్ విభాగాలతో రాష్ట్రప్రభుత్వం సమన్వయం చేసింది. పశ్చిమబెంగాల్ కోస్ట్‌గార్డ్ విభాగాల్ని, అక్కడి అధికారుల్ని అప్రమత్తం చేసింది. ఎట్టకేలకు శంకర్‌పూర్ ఫిషింగ్‌హార్బర్ సమీపంలో పడవను, అందులోని ఏడుగురు మత్స్యకారుల్ని రక్షించగలిగారు.

# బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందిన. ఆరుగురు ఆడబిడ్డల తండ్రి గురిజాల చిన్న నరసయ్య వ్యవసాయ కూలీ...

## చూపరులను సైతం కంటతడి పెట్టిస్తున్న దృశ్యం...

(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, ఆగస్టు 27)



మర్రిపూడి గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ గురిజాల చిన్న నరసయ్య (40) బ్రెయిన్ స్ట్రోక్ తో గురువారం తెల్లవారు జామున మృతి చెందాడు. మృతుడు నరసయ్యకి భార్య. ఆరుగురు ఆడపిల్లలు ఉన్నారు. తండ్రి అకాల మరణం చెందడంతో పసికందులైన ఆడపిల్లలు తన తండ్రికి ఏమైందో కూడా తెలియనటువంటి దయనీయ స్థితిలో ఉన్నారు. భార్య సునీత (35) భర్త లేని జీవితాన్ని ఎలా ముందుకు నెట్టుకు పోవాలో తెలియక శోకసముద్రంలో మునిగిపోతూ ఉంది. తన ఆరుగురు బిడ్డల్లో పెద్ద కుమార్తెకు గత సంవత్సరం వివాహం జరిగింది. కూలి నాలి చేసుకుంటూ తన రెక్కల కష్టంతో కుటుంబాన్ని పోషిస్తున్నాడు మతుడు నరసయ్య. బ్రెయిన్ స్ట్రోక్





తో మృతి చెందడంతో ఈకుటుంబం పరిస్థితి ఏమిటో అర్థముగా కాక దయనీయస్థితిలో భార్య బోధిస్తుంది. మృతుడు తోబుట్టువులు ఆరుగు తమ్ముడు లేని లోకాన్ని జీర్నించుకోలేకపోతున్నాను. పుట్టిల్లు అనే ఆ పదానికి అర్థం లేకుండా దేవుడు మాకు నిన్ను దూరం చేశాడు అంటూ తోబుట్టువులు బోరును వినిపిస్తున్నారు. మృతుడు ఆరుగురు ఆడపిల్లలను చూసిన రక్తసంబంధికులు బంధువులను ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి.

# ప్లాస్టిక్ రహిత కనిగిరే లక్ష్యం

## మున్సిపల్ కమిషనర్ శ్రీధర్

## గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 27)

స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కొరకు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రూపొందించిన "పరిసరాల పరిశుభ్రత – ఆరోగ్యానికి భద్రత" అనే కరపత్రాన్ని గురువారం కనిగిరి పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ పి. శ్రీధర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మంద్రు ప్రవీణ్ కుమార్ సంయుక్తంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ పి. శ్రీధర్ మాట్లాడుతూ, పర్యావరణాన్ని పరిరక్షించి భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. మార్కాపురం జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా మార్చడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రభుత్వ శాఖలతో పాటు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు మరువలేనివన్నారు. తడి చెత్త, పొడి చెత్త, హానికర వ్యర్థాలను ఇంట్లోనే వేరు చేయాలని, వీధులు, కాలువలు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం చట్టరీత్యా నేరమని, ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని పిలుపునిచ్చారు. వీలైతే తడి చెత్తతో ఇంట్లోనే సేంద్రీయ ఎరువును తయారు చేసుకోవాలని సూచించారు. గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మంద్రు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ నియమాలపై అవగాహన పెంచుకొని పరిశుభ్రత ఇంటి నుంచే ప్రారంభం కావాలని, మన పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా మార్చడంలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ నయాబ్ రసూల్, ఐటీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జంషీర్ అహమ్మద్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ జిల్లా కమిటీ మెంబర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కూటమి అన్ని స్థానాలకు పోటీ చేస్తుంది

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 27)




రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని కూటమి సీపీఐ, సీపీఎం, ఇతర ప్రజాస్వామ్యవాదులు, ప్రజాసంఘాలు, లౌకికవాద శక్తులను కలుపుకొని జిల్లాలోని ఒంగోలు నగర మేయర్ స్థానంతో పాటు అన్ని మున్సిపల్ చైర్మన్, కార్పొరేటర్, కౌన్సిలర్ స్థానాలకు, అలాగే జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా తెలిపారు. గురువారం ఒంగోలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ రెండున్నర సంవత్సరాల పాలనలో ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. అలాగే గతంలో ఐదు సంవత్సరాలు పరిపాలించిన జగన్ మోహన్ రెడ్డి పాలన కూడా ప్రజల్లో వ్యతిరేకతకు కారణమైందని, ప్రస్తుతం మూడవ ప్రత్యామ్నాయంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని సైదా అన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ప్రజలను, నిరుద్యోగ యువతీ యువకులను అబద్ధాలతో, మాయమాటలతో మోసం చేస్తోందని రాష్ట్ర స్పోర్ట్స్ సెల్ చైర్మన్ జి.వి.ఎస్. కమలాకర్ అన్నారు. మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ఎన్డీఏ కూటమి పాలనలో పూర్తిగా కనుమరుగైపోయిందని, గ్రామీణ ప్రాంతాల్లో కనీసం తాగునీరు కూడా లభించని పరిస్థితులు నెలకొన్నాయని రాష్ట్ర రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ చైర్మన్ గంట నవీన్ నాయుడు అన్నారు. మోడీ 12 సంవత్సరాల పాలనలో కార్మికులు, కర్షకులకు ఉపాధి కరువై అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆత్మహత్యలకు పాల్పడుతున్న పరిస్థితులు నెలకొన్నాయని రాష్ట్ర కేకేసి చైర్మన్ కైపు వెంకటకృష్ణారెడ్డి అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఒంగోలు మేయర్ స్థానంతో పాటు 62 మున్సిపల్ డివిజన్లలో కలిసి వచ్చే పార్టీలతో కలిసి కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తుందని నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవిరెడ్డి ఆదినారాయణ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ మన్నం ప్రసన్నరాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, ఉపాధ్యక్షులు షేక్ రసూల్, కనుమర్లపూడి వేణు రాజు, గోరంట్ల కోటేశ్వరరావు, తెలుగతోటి బుజ్జి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుంద్రుకుంట్ల సుబ్బారావు, జిల్లా మైనార్టీ డిపార్ట్మెంట్ అధ్యక్షుడు షేక్ మహబూబ్ వలి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధీర్ వర్మ, ఉంగరాల శీను, పైన మధు, షేక్ రావుఫ్, కొప్పోలు సుబ్బారావు, బొడ్డు సతీష్, మరియమ్మ, జాకబ్, పాలంక రెడ్డి, గోనుగుంట్ల శ్రీనివాసులు, ఇమ్రాన్, సుభాని, శ్రీనివాసరాజు, గురు బాబు, షేక్ జిలాని, తదితరులు పాల్గొన్నారు.

# మదర్ థెరిస్సా సేవలు చిరస్మరణీయం

## డాక్టర్ బొమ్మల రామలింగేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 27)



మదర్ థెరిస్సా 116వ జయంతి వేడుకలు ఒంగోలు ఆర్టీవో కార్యాలయం సమీపంలోని మదర్ థెరిస్సా విగ్రహం వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. మదర్ థెరిస్సా విగ్రహ ట్రస్ట్ ఫౌండర్ శశి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎయిమ్స్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ బొమ్మల రామలింగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేశారు. డాక్టర్ రామలింగేశ్వరరావు మాట్లాడుతూ పేదలు, అనాథలు, దివ్యాంగుల పట్ల మదర్ థెరిస్సా చూపించిన ప్రేమ, చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆమె ఆశయాలను స్మరించుకుంటూ ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. మదర్ థెరిస్సా విగ్రహాన్ని ప్రతిష్ఠించిన రాజ్య సభ సభ్యులు వై.వి. సుబ్బారెడ్డికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వై.వి. సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలను ఆడంబరంగా నిర్వహించకుండా పేదలకు ఉచిత వైద్య సేవలు అందించారని సూచించేవారని, ఆయన సూచనల మేరకు ఎయిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. "శాంతి అనేది ఒక చిరునవ్వుతో మొదలవుతుంది. మనమందరం గొప్ప పనులు చేయలేకపోయినా, చిన్న పనులను గొప్ప మనసుతో, ప్రేమతో చేయగలం" అని డాక్టర్ రామలింగేశ్వరరావు అన్నారు. కార్యక్రమంలో అద్దంకి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ఆనందరావు, భూమిరెడ్డి రవణమ్మ, పాస్టర్లు కందవల్లి ఏసుదాసు, అండి సురేష్, ఎలీషా, కోటేశ్వరరావు, శామ్యూల్, సుబ్బారావు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.





# ఓటర్ల సవరణ దరఖాస్తులను త్వరగా పరిష్కరిస్తాం

## రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహణ

## ఈ నెల 29, 30 తేదీల్లో నిర్వహించే ప్రత్యేక శిబిరాల్లో బిఎల్ఓలతో పాటు బిఎల్ఏలు పాల్గొనాలి

## ఆర్ డి ఓ చంద్రమోహన్

( షణ్ముఖ వెలుగు, ?బద్వేల్, ఆగస్టు 27)



భారత ఎన్నికల సంఘం ఉత్తర్వుల మేరకు చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరిస్తామని ఎన్నికల నమోదు అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ స్పష్టం చేశారు. గురువారం బద్వేల్ ఆర్డీఓ కార్యాలయంలో అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో వారపు సమీక్షా సమావేశం నిర్వహించారు. ?ఈ సందర్భంగా ఆర్డీఓ చంద్రమోహన్ మాట్లాడుతూ ఆగస్టు 27వ తేదీ వరకు అందిన నోటీసులు, హియరింగ్ పూర్తయిన అంశాల వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. నియోజకవర్గంలో కొత్తగా వచ్చిన ఫారం-6 (కొత్త ఓటరు నమోదు), ఫారం-6ఏ (విదేశీ ఓటరు), ఫారం-7 (ఓటరు పేరు తొలగింపు), మరియు ఫారం-8 (సవరణలు లేదా చిరునామా మార్పు) దరఖాస్తులను క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేసి క్లియర్ చేస్తున్నామని తెలిపారు. ?ముఖ్యంగా ఈ నెల 22, 23వ తేదీల్లో నిర్వహించిన ప్రత్యేక ప్రచార దినాలలో పెద్ద ఎత్తున అందిన ఫారం 6, 7, 8 లను అత్యంత పారదర్శకంగా, త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాబోయే ఆగస్టు 29 మరియు 30వ తేదీల్లో పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు ఆర్డీఓ ప్రకటించారు. ఈ శిబిరాల్లో బూత్ స్థాయి అధికారులతో పాటు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ స్థాయి ఏజెంట్లు కూడా విధిగా పాల్గొని ఓటరు జాబితా పక్కాగా రూపొందించేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా యంత్రాంగం పనిచేస్తోందని తెలిపారు. ?ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లోకి జెన్ జీ.. ఇగో వీడి యువతను కలుపుకుపోవాలి: మంత్రి నారా లోకేశ్

### ప్రామాణికత, భాగస్వామ్యం కోరుకుంటున్న జెన్ జీ యువత
### ఇగోను పక్కనపెట్టి యువతను భాగస్వామ్యం చేయాలన్న లోకేశ్
### నియోజకవర్గాల్లో యువత, ఇన్‌ఫ్లుయెన్సర్లతో చర్చిస్తామని వెల్లడి
### యువత నుంచి అద్భుతమైన ఆలోచనలు వస్తున్నాయని వ్యాఖ్య
### ముంబైలో ఫార్చ్యూన్ ఇండియా అవార్డుల కార్యక్రమంలో కీలక ప్రసంగం

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 27)**




రాజకీయ పార్టీలు, నాయకులు తమ సంప్రదాయ పద్ధతులకు స్వస్తి పలికి, పాలనలో, నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో యువతను క్రియాశీల భాగస్వాములను చేయాలని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. జెన్ జీ యువత ఆలోచనలకు అనుగుణంగా రాజకీయాలు మారాల్సిన అవసరం ఉందని, వారిని తక్కువ అంచనా వేయరాదని హితవు పలికారు. బుధవారం నాడు ముంబైలో జరిగిన 'ఫార్చ్యూన్ ఇండియా 40 అండర్ 40' అవార్డుల కార్యక్రమంలో లోకేశ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాజకీయాలు, పాలనలో యువత భాగస్వామ్యంపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.

ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "యువతరంతో నా అనుభవం ద్వారా నేను నేర్చుకున్న అతిపెద్ద పాఠం చాలా సులభమైంది. వారిని ఎప్పుడూ తక్కువ అంచనా వేయొద్దు, వారిని తక్కువ చేసి మాట్లాడొద్దు. వారిని మొత్తం అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములను చేయాలి" అని అన్నారు. రాజకీయాల్లో యువత ప్రాధాన్యంపై ప్రస్తుత చర్చకు చాలా కాలం ముందే తాను, తమ ముఖ్యమంత్రి గారు యువతతో మమేకమవుతున్నామని లోకేశ్ గుర్తుచేశారు.

తాము ఒక నియోజకవర్గానికి వెళ్లినప్పుడు, అక్కడి యువత, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో ప్రత్యేకంగా సమావేశమవుతామని వివరించారు. ""మేము ఇంకా మెరుగ్గా ఎలా చేయగలం?', 'ఈ నియోజకవర్గంలో విభిన్నంగా ఏం చేయొచ్చు?' అని వారిని అడుగుతాం" అని తెలిపారు. ఇలాంటి నిర్మాణాత్మక చర్చల నుంచి ఎన్నో అద్భుతమైన ఆలోచనలు పుట్టుకొస్తాయని, వాటిని కేవలం వినడమే కాకుండా, అమలు చేయడానికి తమ వద్ద ఒక పక్కా వ్యవస్థ ఉందని లోకేశ్ తెలిపారు. "యువత నుంచి వచ్చే ఆలోచనలను స్వీకరించి, వాటిని ఫాలో-అప్ చేసే విధానం మాకుంది. వారిని సంభాషణలో భాగం చేయడమే వారు కోరుకుంటున్న మొదటి విషయం అని నేను నమ్ముతున్నాను" అని ఆయన పేర్కొన్నారు.

యువత సూచనలు, ఆలోచనలతో పాలనను మరింత మెరుగుపరచవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.మారుతున్న కాలానికి అనుగుణంగా రాజకీయ నాయకులు కూడా తమ వైఖరిని మార్చుకోవాలని లోకేశ్ సూచించారు. "రాజకీయ నాయకులుగా మనం మన ఇగోని, అడ్డుగోడలను వదిలేయడం చాలా ముఖ్యం. ఈ రోజుల్లో యువత మీతో భావోద్వేగ స్థాయిలో మమేకమవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. వారు మీ నుంచి కోరుకునేది కేవలం ప్రామాణికత మాత్రమే" అని అన్నారు. కల్మషం లేనితనం, పారదర్శకతే భారతదేశంలో తర్వాతి తరం రాజకీయ నాయకులకు ముఖ్యమైన లక్షణాలుగా నిలుస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. "భారతదేశంలో నవతరం రాజకీయ నాయకుల నుంచి యువత ఆశిస్తున్నది అదేనని నేను గట్టిగా నమ్ముతున్నాను" అని లోకేశ్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

## లోక్‌సభ స్థానాలు మరో 25 ఏళ్లపాటు ఇలాగే ఉండాలి.. ప్రధాని మోదీకి ఖర్గే లేఖ



నియోజకవర్గాల పునర్విభజన పై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీకి వీ వీశీలఱ) లేఖ రాశారు. ప్రస్తుత లోక్‌సభ స్థానాల సంఖ్య 543 మరో 25 ఏళ్లపాటు ఇలాగే ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్రాల వారీగా ఉన్న లోక్‌సభ స్థానాల్లోనూ ఎలాంటి మార్పులు చేయొద్దని సూచించారు. డీలిమిటేషన్ దేశ రాజకీయాలపై తీవ్ర ప్రభావం చూపే అత్యంత కీలకమైన విషయమని తెలిపారు. దీనిపై నిర్ణయం తీసుకునే ముందు అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాల అభిప్రాయాలకూ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

2029 లోక్‌సభ ఎన్నికల నుంచే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఖర్గే డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని వెంటనే అమల్లోకి తెచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. జనాభా నియంత్రణకు కృషి చేసిన రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా రాజ్యాంగపరమైన రక్షణ కల్పించాలని పేర్కొన్నారు. డీలిమిటేషన్‌పై ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా విస్తృత రాజకీయ సంప్రదింపులు జరపాలన్నారు.

## సీఆర్డీఏ సమావేశం.. పలు పరిపాలన అనుమతులకు ఆమోదం



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 27)**

ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో 65వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధ పరిపాలన అనుమతులకు ఆమోదం లభించింది. రూ.596 కోట్లతో లైబ్రరీ, కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం, రూ.1,430 కోట్లతో క్రిటికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటుకు అనుమతులు ఇచ్చినట్లు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ పేర్కొన్నారు. 29 గ్రామాల లేఅవుట్ రోడ్లను బీటీగా అభివృద్ధి చేసేందుకు ఆమోదం తెలిపారు. అమరావతి నుంచి మంగళగిరికి తాగునీరు అందించేందుకు అంగీకరించారు. డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టమ్ డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్‌కు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్, ఐఓసీఎల్ గ్రీన్ ఎనర్జీ అభివృద్ధికి కూడా అనుమతులు ఇచ్చినట్లు మంత్రి నారాయణ వెల్లడించారు. 2026 జనవరి 6లోపు రుణాలు తీసుకున్న రెండో దశ భూ సమీకరణ రైతులకు కూడా రుణమాఫీ వర్తింపజేసేందుకు సీఎం చంద్రబాబు అంగీకరించినట్లు తెలిపారు.

## రాయలసీమ ప్రాజెక్టులకు ఏం చేశారు జగన్?

### సూపర్ ఎల్‌నినోలోనూ సీమకు 11,500 క్యూసెక్కులు ఇస్తున్నాం

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 27)**

'ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి జగన్ రాయలసీమ జిల్లాల్లో సాగునీటి ప్రాజెక్టులకు ఏం చేశారు? ఇప్పుడు ఏవేవో మాట్లాడుతున్నారు. 2014-19లో తెదేపా ప్రభుత్వం రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు రూ.12,000 కోట్లు ఖర్చు పెట్టింది. 2024-26 మధ్య సాగునీటికి ఎన్డీయే ప్రభుత్వం రూ.27,000 కోట్లు ఖర్చు పెడితే అందులో సగం రాయలసీమకే వెచ్చించాం. కానీ ఐదేళ్ల పాలనలో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు కేవలం రూ.2వేల కోట్లే ఖర్చు చేసిన మీకు మాట్లాడే హక్కు ఎక్కడిది జగన్?' అని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నిలదీశారు. 'ప్రస్తుతం కృష్ణాలో వచ్చిన నీటి లభ్యత ఆధారంగా రాయలసీమకు పకడ్బందీగా నీళ్లిస్తున్నాం. శ్రీశైలం నుంచి రాయలసీమకు ప్రతి రోజూ 11,500 క్యూసెక్కుల నీళ్లు వదులుతున్నాం.' అని బుధవారం రాత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. ఇందులో జగన్ విమర్శలకు సమాధానం ఇచ్చారు.

శ్రీశైలం జలాశయానికి కిందటి ఏడాది 2,000 టీఎంసీల నీళ్లు వస్తే ఈ ఏడాది సూపర్ ఎల్‌నినో వల్ల 208 టీఎంసీలే వచ్చాయి. అందులో 66% ఏపీ వాటా. అందులో చెన్నై నీటి అవసరాలు సహా రాష్ట్రంలో కృష్ణా కింద 100 టీఎంసీలు ఏడాది మొత్తం మీద తాగునీటికే ఇవ్వాలి. ఇది దృష్టిలో ఉంచుకునే రాయలసీమకు రోజూ 11,500 క్యూసెక్కులు ఇస్తున్నాం.

సూపర్ ఎల్‌నినో నేపథ్యంలో ముఖ్యమంత్రి.. నాతో సహా అధికారులు, జిల్లా కలెక్టర్లు, యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. వర్షపాతం లోటు వల్ల తాగునీటి అవసరాలకే మొదట ప్రాధాన్యం ఇవ్వాలని, ఆ తర్వాతే అవకాశం ఉన్న చోట ఆరుతడి పంటలకే నీళ్లు ఇవ్వాలని కచ్చితమైన ఆదేశాలు ఇచ్చాం. ఒక్క గోదావరి డెల్టాలో 10.40 లక్షల ఎకరాలు మినహా మిగిలిన ప్రాంతాల్లో ఉన్న నీటిని 2027 జులై వరకు తాగునీటికే భద్రంగా దాచుకోవాలని ప్రజలకు, రైతులకు అవగాహన కల్పిస్తున్నాం.



శ్రీశైలంలో తెలంగాణ విద్యుత్తు ఉత్పత్తి చేసి నీళు దిగువకు వదిలేస్తోందని జగన్ విమర్శిస్తున్నారు. ఆ నీరు నాగార్జునసాగర్‌కే వస్తుంది. సాగర్ కుడి, ఎడమ కాలువలు, కృష్ణా డెల్టాలో తాగునీటి అవసరాలు తీరాలంటే ఆ నీరు సాగర్‌కు రావాల్సిందే కదా! సాగర్‌కు, ఆ దిగువ కూడా ఏపీకి తాగునీటి అవసరాలు ఉన్నాయి కదా.. ఆ అవగాహన కూడా లేకుండా జగన్ విమర్శలు చేస్తే ఎలా? జలవిద్యుత్తు ఉత్పత్తితో వచ్చే నీటిని ఏపీకి తీసుకునేలా ఎప్పటికప్పుడు కేంద్ర జలశక్తి, కృష్ణా బోర్డు అధికారులతో సంప్రదిస్తూనే ఉన్నాం.

## బాలినేని శ్రీనివాస రెడ్డికి ఘన స్వాగతం పలికిన జనసైనికులు







**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, ఆగస్టు 27)**

పొదిలిలోని ఓ వివాహ కార్యక్రమానికి హాజరవ్వడానికి హైదరాబాదు నుండి రోడ్ మార్గంలో వస్తున్న మాజీ మంత్రి,జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా కీలక నేత బాలినేని శ్రీనివాసరెడ్డిని ఎర్రగొండపాలెం రోడ్డులోని వెల్లంపల్లి టోల్ ప్లాజా నందు జనసైనికుడు బంటు క్రిస్టఫర్ ఆధ్వర్యంలో స్థానిక జనసైనికులు ఘన స్వాగతం పలికారు.. అనంతరం దృశ్యాలువ పూలమాలతో ఘనంగా సన్మానించి,వారి స్వగృహానికి ఆహ్వానించి అల్పాహార విందును ఏర్పాటు చేశారు..ఈ నేపథ్యంలో ప్రస్తుత ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో జరుగుతున్న జనసేన కార్యకలాపాలపై విస్తృతంగా నాయకులతో బాలినేని శ్రీనివాసరెడ్డి విస్తృతంగా చర్చించారు..ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలకు అనుగుణంగా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు..రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండి,కూటమి అభ్యర్థుల విజయం కోసం తోడ్పడాలని ఆదేశించారు..ఈ కార్యక్రమంలో జన సైనికుడు బంటు క్రిస్టఫర్ తో పాటు గాజుల వేణు, అచ్యుతరావు,మూర్తయ్య,ఏఎంసి డైరెక్టర్ ఆవుల వెంకటేశ్వర్లు,రమణారెడ్డి, అచ్చయ్య,చిలకల రమణారెడ్డి తదితర జనసైనికులు పాల్గొన్నారు..

## నారాయణరావు ఇక లేడన్న వార్త తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది: చిరంజీవి

### ప్రముఖ సీనియర్ నటుడు, నిర్మాత జీవీ నారాయణరావు కన్నుమూత



### ఆయన మృతి పట్ల మెగాస్టార్ చిరంజీవి స్పందన

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 27)**

టాలీవుడ్‌లో మరో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ సీనియర్ నటుడు, నిర్మాత జీవీ నారాయణరావు అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన మరణవార్త తెలిసి సినీ పరిశ్రమ దిగ్భ్రాంతికి గురైంది. ముఖ్యంగా మెగాస్టార్ చిరంజీవి, తన ఆత్మీయ మిత్రుడిని కోల్పోయానంటూ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా సంతాపం ప్రకటించారు."ప్రముఖ సీనియర్ నటుడు, నిర్మాత, నా ఆత్మీయ మిత్రుడు నారాయణరావు ఇక లేరనే వార్త నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది" అని చిరంజీవి ఆవేదన వ్యక్తం చేశారు. నారాయణరావుతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, "నారాయణరావుతో నాకు ఎంతో సన్నిహితమైన అనుబంధం ఉంది. 'దేవాంతకుడు', 'యముడికి మొగుడు' వంటి చిత్రాలను నాతో నిర్మించిన నిర్మాతగా మా ప్రయాణంలో ఎన్నో మధురమైన జ్ఞాపకాలు ఉన్నాయి" అని పేర్కొన్నారు.

1976లో కె. బాలచందర్ దర్శకత్వంలో వచ్చిన 'అంతులేని కథ' చిత్రంతో నారాయణరావు వెండితెరకు పరిచయమయ్యారు. ఆ తర్వాత ఎన్నో చిత్రాల్లోనూ, పలు టెలివిజన్ సీరియళ్లలోనూ తన విలక్షణమైన నటనతో ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని చిరంజీవి కొనియాడారు.

చివరగా, "ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, సన్నిహితులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఓం శాంతి" అంటూ తన సంతాప సందేశాన్ని ముగించారు. నారాయణరావు మృతితో టాలీవుడ్ ఒక మంచి నటుడిని, నిర్మాతను కోల్పోయిందని పలువురు సినీ ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు.

## బద్వేల్ తాసిల్దార్ తిరుమల బాబు ను మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్ఆర్ కడప జిల్లా ఆర్యవైశ్య నాయకులు



(షణ్ముఖ వెలుగు, బద్వేల్ , ఆగస్టు 27)

బద్వేల్ మండల తాసిల్దార్ డి.తిరుమల బాబు గారిని గురువారం కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ గారి ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ గారిని శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆర్యవైశ్య వర్గానికి సంబంధించి రెవెన్యూ విభాగంలో ఎదురయ్యే పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఆర్యవైశ్యులకు ఎలాంటి సమస్యలు వచ్చినా సానుకూలంగా స్పందించి, వాటి పరిష్కారానికి తగిన కృషి చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ రిలేషన్స్ కమిటీ జిల్లా వైస్ చైర్మన్ పత్తి వెంకట నరసింహారావు, జిల్లా ఉద్యోగుల కమిటీ వైస్ చైర్మన్ సోమిశెట్టి ఖాజారావు, ఇతర ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలను తీవ్రతరం చేసిన అర్బన్ ఎస్ ఐ జయ రాములు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు



(షణ్ముఖ వెలుగు, ?బద్వేల్, ఆగస్టు 27)

బద్వేల్ పట్టణంలో రోజురోజుకూ పెరుగుతున్న జనాభా, వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని గురువారం సాయంత్రం అర్బన్ ఎస్ఐ జయరాములు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టారు.

?ఈ సందర్భంగా ఎస్ఐ జయరాములు మాట్లాడుతూ... ప్రధాన రహదారులపై, నడిరోడ్డుపై ఎక్కడపడితే అక్కడ తోపుడు బండ్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలను నిలిపివేస్తే గట్టి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. వ్యాపారస్తులు కూడా తమ దుకాణాల ముందు, రోడ్డుపై వాహనాలు నిలపకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం నిర్వహించిన తనిఖీల్లో భాగంగా వాహనాల రికార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు సరిగ్గా లేనివారికి, అలాగే నంబర్ ప్లేట్లు లేని వాహనదారులకు జరిమానా విధించారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్, సీటు బెల్టు ధరించాలని, మద్యం సేవించి గానీ, మొబైల్ మాట్లాడూతూ గానీ వాహనాలు నడపకూడదని స్పష్టం చేశారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల ఘోర ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరశీ రికార్డులు సరిగా లేని వాహనాలకు జరిమానా విధించారు.

## బ్యాంకింగ్ నిబంధనల మార్పులకు వ్యతిరేకంగా బ్యాంకు ఉద్యోగుల నిరసన




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 27)

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన బ్యాంకింగ్ నిబంధనల మార్పులు, ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణ ప్రణాళికలు, పనితీరుతో అనుసంధానించిన ప్రోత్సాహకాల (ాౄ×)లో అసమానతలు, అలాగే ఐదు రోజుల బ్యాంకింగ్ విధానం అమలుపై దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అంశాలను పరిష్కరించకపోవడాన్ని నిరసిస్తూ ఒంగోలులో బ్యాంకు ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. ప్రకాశం జిల్లా యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (ఖఫీదీఖ) ఆధ్వర్యంలో ఒంగోలులోని ాదీ× =దీూ తులసీరామ్ సెంటర్ వద్ద ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఖఫీదీఖ కన్వీనర్ రాజీవ్ రతన్ దేవ్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగ బ్యాంకులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న పలు నిర్ణయాలను వివరించారు. అనంతరం ఉద్యోగులు నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు.

ఈ కార్యక్రమంలో ాదీ×కి చెందిన శ్రీనివాస్ వి., శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, సుబ్బారావు, ఉమాశంకర్, బ్రహ్మానాయుడు, కిషోర్ రెడ్డి, రఘువర్మ, హసద్ కృష్ణారెడ్డి తదితరులతో పాటు ూ×దీజూా నాయకులు పాల్గొన్నారు. ప్రకాశం జిల్లాలోని వివిధ బ్యాంకులు, శాఖలకు చెందిన బ్యాంకర్లు పెద్ద సంఖ్యలో హాజరై నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఏబీఎన్ కాంపౌండ్ వాసుల సాగర్ నీటి సమస్యకు పరిష్కారం చూపిన ఎమ్మెల్యే కందుల

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 27)

పొదిలి నగర పంచాయతీ పరిధిలోని ఏబీఎం కాంపౌండ్ వాసులు సాగర్ నీళ్ళు లేక త్రాగడానికి ఇబ్బంది పడుతున్నామని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ విషయమై ఆయన పొదిలి మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్ రావు తో మాట్లాడి సమస్యను పరిష్కరించమని తెలిపారు. వెంటనే కమిషనర్ మున్సిపల్ ఏ ఈ తో మాట్లాడి ఆ ప్రాంత వాసులకి త్రాగునీరు అందేలాగా పైప్ లైన్ బిగించడం జరిగింది. గురువారం ఉదయం మున్సిపల్ కమిషనర్ తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి సాగర్ పంపును ప్రారంభించడం జరిగింది. దీంతో ఏబిఎం కాంపౌండ్ ప్రజలు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, కమీషనర్ రామ్మోహన్ రావు కు కృతజ్ఞతలు తెలియజేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పొదిలి నగర పంచాయతీ క్లస్టర్ ఇంచార్జి వరికుంట్ల అనిల్, పొదిలి ఎఎంసి చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంస, ఏపీ మెడికల్ కౌన్సిల్ నెంబర్ డాక్టర్ సువర్ణ గీత, పొదిలి పట్టణ అధ్యక్షులు ముల్లా కుద్దూస్, శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతి రావు, పట్టణ తెలుగుదేశం నాయకులు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.







## బాలినేని శ్రీనివాస రెడ్డికి ఘన స్వాగతం పలికిన గుంటక సుబ్బారెడ్డి..

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఆగస్టు 27)

పొదిలిలోని ఓ వివాహ కార్యక్రమానికి పాల్గొనటానికి హైదరాబాదు నుండి రోడ్ మార్గంలో వస్తున్న మాజీ మంత్రి, జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా కీలక నేత బాలినేని శ్రీనివాసరెడ్డిని మార్కాపురం జిల్లా కేంద్రం లోని ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జంక్షన్ వద్ద మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుంటక సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కూటమి నాయకులు, అభిమానులు అట్టహాసంగా ఘన స్వాగతం పలికారు. అనంతరం దృశ్యాలువలు,పూలమాలలతో సన్మానించారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత మార్కాపురం నియోజకవర్గంలో జరుగుతున్న కూటమి కార్యకలాపాలపై విస్తృతంగా గుంటక సుబ్బారెడ్డి తో బాలినేని శ్రీనివాసరెడ్డి చర్చించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండి, కూటమి అభ్యర్థుల విజయం కోసం తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి తో పాటు బేస్తవారిపేట ఎంపీపీ వేగినాటి ఓసురారెడ్డి, మాజీ డీ ఆర్ యు సి సి మెంబర్ ఎం.ఎన్.రెడ్డి, అక్కి పుల్లారెడ్డి, గంట రామకృష్ణారెడ్డి, మద్దాలి కృష్ణ, పద్మాకర్, జన సైనికుడు కంభంపాటి వెంకటరమణ, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు..





## అంకురార్పణతో ఘనంగా ప్రారంభమైన శ్రీగిరి పవిత్రోత్సవాలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 27)

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠపాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పవిత్రోత్సవాలు గురువారం అంకురార్పణతో ఘనంగా ప్రారంభమయ్యాయి. తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితులు పరాంకుశం సీతారామాచార్యులు బృందం వైఖానస ఆగమ సంప్రదాయం ప్రకారంగా పవిత్రోత్సవాలకు శ్రీకారం చుట్టారు. పవిత్రోత్సవాలలో భాగంగా గురువారం ఉదయం ఆలయ అర్చకులు వేద పండితులు శ్రీవారికి సహస్ర నామార్చన, పంచాంగ పఠనం నిర్వహించారు. సాయంత్రం విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, మేదినీ పూజ, మృత్సంగ్రహణం, అంకురార్పణ, చతుర్వేద పారాయణ, పంచ గవ్యారాధన, అకల్మష హోమం, రక్షాబంధనం, పంచగవ్యాధివాసం, క్షీరాధివాసం, జలాధివాసం, శయనాధివాసం కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వర రావు ఆలూరు లక్ష్మీ కుమారి, తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు. భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. పవిత్రోత్సవాలలో భాగంగా 28వ తేదీ శుక్రవారం ఉదయం 6 గంటలకు శ్రీవారికి శుక్రవార అభిషేకం,8 గంటలనుండి కుంభారాధన, నిత్య హోమం, 9 గంటలకు శ్రీవారికి విశేష స్నపన తిరుమంజనం, పవిత్రాల సమర్పణ, సాయంత్రం 6.30 లకు పంచసూక్త హోమం, పారమాత్మిక హోమం, అష్టాశీతి హోమం , రాత్రి 9 గంటలకు శ్రీవారి ఏకాంత సేవ కార్యక్రమాలు జరుగుతాయి. శ్రీవారి పవిత్రోత్సవాలలో పాల్గొన దలచిన భక్తులు శ్రీగిరి దేవస్థానం కార్యాలయంలో సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు కోరారు.



# బ్యూటీ పార్లర్‌కి వెళుతున్నారా?



వేడుకలప్పుడు, అందానికి మెరుగులద్దాలి అనుకున్నప్పుడు... బ్యూటీపార్లర్ బాటపడుతుంటాం. అసలే శ్రావణం పైగా పెళ్లిళ్లు! వెళ్లకుండా ఉండేవారూ తక్కువే. నిజానికి అక్కడ అందం పెంచేసుకోవడం కంటే మునుపటికన్నా మెరుగయ్యామన్న భావన మనల్ని అటువైపు వెళ్లేలా చేస్తుందట. అందుకే బయటికి వచ్చాక మనకే తెలియని ఆత్మవిశ్వాసం ఆవరించేస్తుంది.

**ఇంతకీ సరైనదాన్నే ఎంచుకున్నారా?**

తొలిసారి అయితే... ఇల్లు మారో, కొత్త ప్రదేశంలోనో అయితే పార్లర్‌కి వెళ్లి నేరుగా ఫేషియల్ వగైరా చేయించుకోకండి. తెలిసినవాళ్లని వాకబు చేయండి. వాళ్లయితేనే లోపాలేమైనా ఉంటే చెబుతారు. తెలిసినవాళ్లు లేరా... అయితే ఆన్‌లైన్‌లో వెతకండి. ఇప్పుడు చాలావరకూ బ్యూటీపార్లర్లకు సోషల్‌మీడియాలో ఖాతాలుంటున్నాయి. వాటిని వెతికినా రివ్యూలు దొరుకుతాయి. వాటి ఆధారంగానైనా నిర్ణయించుకోవచ్చు. పోనీ ఓసారి వెళ్లి రిసెప్షన్‌లో సేవలు, దేనికెంత తీసుకుంటున్నారన్నది తెలుసుకోండి. ఈ క్రమంలో లోపల పరిశీలించొచ్చు. చేసేవాళ్లు, శుభ్రత గురించిన అవగాహన వస్తుంది. అలాగే మీకు కావాల్సిన సేవలు ఉన్నాయా అనేదీ ముందుగానే తెలుసుకోవాలి. అప్పుడు సమయం వృథా కాదు.

ఎవరైనా నచ్చారా? : ఆడవాళ్లు బ్యూటీపార్లర్‌కి వెళ్లేది చాలావరకూ విశ్రాంతికోసమే అంటుందో అధ్యయనం. అది దొరకాలంటే తగ్గ సౌకర్యాలు ఉండాలి. కాబట్టి, అదీ గమనించుకోవాలి. ఎక్కువ డబ్బులు పెడితేనే నాణ్యమైన సేవలు అందుతాయని చాలామంది అభిప్రాయం. అది తప్పు. అందరికీ మార్కెటింగ్ చేసుకోవడం రాదు. కాబట్టి, ధర తక్కువ ఉన్నంత మాత్రాన అనుమానించక్కర్లేదు. పేరుకు పెద్ద బ్రాండ్ పెద్ద ప్యాకేజీ తీసుకుని తీరా ప్రయోజనం లేకపోయినా వృథానే! కాబట్టి, నాణ్యమైన సేవలు అందిస్తున్నారా అన్నదే చూసుకోండి. అనవసరంగా ఎక్కువ ఖర్చుపెట్టొద్దు. పార్లర్‌లో బోలెడు మంది ఉంటారు. అయినా ఐబ్రోస్ చక్కగా షేప్ చేశారనో, నొప్పే తెలియకుండా వ్యాక్సింగ్ చేశారనో ఒకరిపై మంచి అభిప్రాయం ఏర్పరచుకుంటాం. అలా ఎవరైనా అనిపిస్తే ముందుగానే షెడ్యూల్ చేయించుకోండి. అప్పుడు అందం చెడదు, మీకూ సంతృప్తి. కొన్నిచోట్ల సర్వీస్ పూర్తయ్యాక ముఖం, జుట్టు గురించి తీసుకోవాల్సిన అదనపు జాగ్రత్తలు చెబుతుంటారు. అవీ అదనపు లాభాలే.

వినండి కానీ... ఏళ్లుగా అదే లుక్... మనకీ బోరే! మార్చాలనుకుంటే సలహా అడిగేది పార్లర్‌లోని నిపుణులనే. కానీ మన మనసులోనూ ఓ ఊహాచిత్రం ఉంటుంది. తీరా వాళ్లేమో అందుకు పూర్తి భిన్నంగా చెబితే నిరాశ మామూలే. అలాగని వాళ్లు చెప్పిందే వేదమని భావించాల్సిన పనిలేదు. మీరేం అనుకుంటున్నారో చెప్పేయండి. తగ్గట్టుగా వాళ్లు మార్పులు చెబుతారు. ఇద్దరూ కలిసి ఆలోచిస్తే అదిరిపోయే లుక్ దొరకదూ? అలాకాకుండా వాళ్లు చెప్పినట్టుగానే చేయాలంటే ఆలోచించాల్సిందే. ఎంత నిపుణులైనా వాళ్లూ మనం చెప్పేది వినాలి. మన ఆలోచనలకు విలువ ఇవ్వాలన్న కనీస అవగాహన లేకపోతే వేరే దానికి వెళ్లడమే మేలు. ప్రొఫెషనల్స్ ఒకే సమయంలో బోలెడు మందికి సేవలందిస్తుంటారు. ఒక్కోసారి మిమ్మల్ని నిర్లక్ష్యం చేయొచ్చు. అలాంటప్పుడు అర్థం చేసుకోవాల్సిందే. కానీ పదే పదే అలా జరుగుతోంటే మాత్రం ఆ సెలూన్‌కి వెళ్లకపోవడమే మేలు. అలాంటిచోట మీ డబ్బులను ఖర్చు చేయాల్సిన పనేలేదు. చిన్నవే... కానీ చాలాసార్లు మనం నిర్లక్ష్యం చేస్తుంటాం. మన కోసం మనం ఆలోచించుకునే సమయమిది. దీన్ని అయిష్టంగా, అసౌకర్యంగా భావించొద్దంటే వీటిని గమనించుకోవాల్సిందే మరి!



# నిద్రపోయే ముందు.. మేకప్ తీయకపోతే..

మేకప్.. మనల్ని రోజంతా అందంగా కనిపించేలా చేసినా రాత్రి పడుకునే ముందు మాత్రం దీన్ని పూర్తిగా తొలగించక తప్పదు. లేదంటే వివిధ రకాల చర్మ సౌందర్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఐ మేకప్ విషయంలోనూ ఇది వర్తిస్తుందంటున్నారు నిపుణులు. మేకప్.. మనల్ని రోజంతా అందంగా కనిపించేలా చేసినా రాత్రి పడుకునే ముందు మాత్రం దీన్ని పూర్తిగా తొలగించక తప్పదు. లేదంటే వివిధ రకాల చర్మ సౌందర్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఐ మేకప్ విషయంలోనూ ఇది వర్తిస్తుందంటున్నారు నిపుణులు. మరి, ఇంతకీ పడుకునే ముందు ఐ మేకప్ తొలగించుకోకపోతే ఎలాంటి సమస్యలొస్తాయి? దీన్ని సరైన పద్ధతిలో తొలగించుకోవడమెలా? రండి.. తెలుసుకుందాం..!

చర్మ అలర్జీలు : కంటి మేకప్ తొలగించుకోకుండా పైపైన శుభ్రం చేసుకొని పడుకుంటుంటారు కొంతమంది అమ్మాయిలు. దీనివల్ల రాత్రి మనకు తెలియకుండానే కళ్లు దురద పుట్టచ్చు.. నలపచ్చు.. దాంతో మేకప్ కళ్లలోకి చేరుతుంది.. అలాగే అటూ ఇటూ దొర్లే క్రమంలో దిండ్లు, బెడ్‌షీట్స్‌కి సైతం మేకప్ అంటుకుంటుంది. అక్కడి నుంచి చర్మం పైకి చేరి లేనిపోని ఇన్ఫెక్షన్లకు కారణమవుతుంది. కాబట్టి ఈ సమస్యలన్నీ తలెత్తకూడదంటే కాస్త ఓపిక చేసుకొని ఐ మేకప్‌ని తొలగించుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.

మస్కారా తొలగిస్తున్నారా? : కనురెప్పల్ని తీర్చిదిద్దుకోవడానికి, వాటిని వంపులు తిరిగేలా చేయడానికి కొంతమంది మస్కారా వాడుతుంటారు. అయితే రాత్రంతా మస్కారా పెట్టుకొని ఉండడం వల్ల రెప్పలకు తేమ అందక అవి తమ సహజత్వాన్ని కోల్పోతాయి. ఇదిలాగే కొనసాగితే కనురెప్పలు క్రమంగా పల్చబడి కంటి అందం దెబ్బతినే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. కాబట్టి రాత్రి ఇంటికి చేరుకున్న తర్వాత మస్కారాను పూర్తిగా తొలగించుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

నల్లటి వలయాలు రోజంతా అలసిపోయిన శరీరం రాత్రి పడుకున్నప్పుడు విశ్రాంతి తీసుకున్నట్లే.. కళ్లూ రాత్రి పూట రిలాక్సవుతాయి. ఈ క్రమంలో కళ్ల చుట్టూ ఉండే చర్మకణాలు యాక్టివేట్ అయి అక్కడి చర్మాన్ని రిపేర్ చేసుకుంటాయి. అయితే రాత్రి పూట మేకప్ తొలగించకుండా అలాగే పడుకోవడం వల్ల పలు సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందట. కాబట్టి రాత్రి పూట కళ్లకు వేసుకున్న మేకప్ తొలగించి వాటికి కాస్త సాంత్వన ఇవ్వడం

# అదే మా 'సౌందర్య మంత్రం' అంటూ..



అందంగా మెరిసిపోవాలంటే మార్కెట్లో దొరికే బ్యూటీ ఉత్పత్తులు వాడాలి.. మేకప్ వేసుకోవాలి.. అనుకుంటారు కొందరు. కానీ జెన్‌జీ అమ్మాయిలు ఈ సూత్రాన్ని తిరగరాస్తున్నారట! మినిమలిజంలోనే సిసలైన అందం దాగుందని చెప్పడమే కాదు.. ఆచరించి చూపిస్తున్నారు కూడా. అందంగా మెరిసిపోవాలంటే మార్కెట్లో దొరికే బ్యూటీ ఉత్పత్తులు వాడాలి.. మేకప్ వేసుకోవాలి.. అనుకుంటారు కొందరు. కానీ జెన్‌జీ అమ్మాయిలు ఈ సూత్రాన్ని తిరగరాస్తున్నారట! మినిమలిజంలోనే సిసలైన అందం దాగుందని చెప్పడమే కాదు.. ఆచరించి చూపిస్తున్నారు కూడా. ఈ క్రమంలోనే బామ్మల కాలం నాటి సహజసిద్ధమైన సౌందర్య చిట్కాలకు ప్రాధాన్యమిస్తున్నారట. ఆ గోల్డెన్ టిప్స్‌ని సోషల్ మీడియాలో పంచుకుంటూ ఎంతోమందిలో సౌందర్య స్పృహ పెంచుతున్నారట. మరి, ఇంతకీ జెన్‌జీ అమ్మాయిలు పాటిస్తున్న ఆ చిట్కాలేమిటో తెలుసుకుందాం రండి..

పైపై మెరుగులకు 'నో'! మొటిమలు, నల్ల మచ్చలు.. ఎవరికీ కనిపించకుండా మేకప్‌తో దాచేయాలనుకుంటారు చాలామంది. కానీ చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం కంటే.. ఈ చర్మ సమస్యలు రాకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడం మంచిదంటున్నారు జెన్‌జీ అమ్మాయిలు. ఈ క్రమంలోనే చర్మాన్ని లోలోపలి నుంచి మెరిపించడానికి రసాయనాలతో కూడిన బ్యూటీ ఉత్పత్తులకు బదులు.. చర్మాన్ని శుభ్రం చేసుకోవడం, మాయిశ్చరైజర్ రాసుకోవడం, సన్‌స్క్రీన్ అప్లై చేసుకోవడం.. వంటి సింపుల్ రొటీన్‌ని పాటిస్తున్నారట. వీటిలోనూ ఇతరులతో పోల్చుకోకుండా తమ చర్మతత్వానికి నప్పే ఉత్పత్తుల్నే ఆచితూచి, లేబుల్‌ని క్షుణ్ణంగా పరిశీలించి మరీ ఎంచుకుంటున్నారట. ఇలా చర్మం లోలోపలి నుంచి ఆరోగ్యంగా ఉన్నప్పుడే బయటికి కాంతివంతంగా కనిపిస్తుందని.. ఇలాంటప్పుడు చర్మానికి తక్కువ మేకప్ అవసరమవుతుందని, తద్వారా చర్మ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వారు భావిస్తున్నట్లు నిపుణులు చెబుతున్నారు.

సన్‌స్క్రీన్.. బయటికి వెళ్లినప్పుడు ఎండ వల్ల చర్మం డ్యామేజ్ కాకుండా సన్‌స్క్రీన్ రాసుకోవడం చాలామందికి అలవాటే. సూర్యకాంతిలోని అతినీల లోహిత కిరణాలు, మొబైల్ నుంచి వచ్చే నీలి కాంతి.. చర్మంపై ప్రతికూల ప్రభావం చూపి చిన్నతనంలోనే వృద్ధాప్య ఛాయలు రావడం, నల్లమచ్చలు ఏర్పడడం.. వంటి చర్మ సమస్యలకు దారితీస్తాయని; ఇవి రాకుండా ముందు జాగ్రత్తగా జెన్‌జీ సన్‌స్క్రీన్ లోషన్‌పై ఆధారపడుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. వీటిలోనూ చర్మతత్వాన్ని బట్టి జెల్ ఆధారిత లోషన్లకు ప్రాధాన్యమిస్తున్నారట.

గుడ్డిగా నమ్మేయకుండా..! అభిమాన తార యాడ్‌లో చూశామనో, బ్యూటీ ఇన్‌ఫ్లుయెన్సర్లు వాడుతున్నారనో.. కొన్ని సౌందర్యోత్పత్తుల్ని మరో ఆలోచన లేకుండా కొనేసి ఉపయోగిస్తుంటారు కొందరు. కానీ జెన్‌జీ అమ్మాయిలు ఇది బ్యాడ్ అప్రోచ్ అంటున్నారు. ఒక ఉత్పత్తిని ఎవరు ప్రమోట్ చేశారనే విషయాన్ని పక్కన పెట్టి.. అసలు ఈ బ్యూటీ చిట్కా తమకు నప్పుతుందా, లేదా అనే విషయాన్ని గూగుల్ చేయడం లేదంటే ఈ విషయంలో సౌందర్య నిపుణుల సలహాలు తీసుకోవడం.. వంటివి చేస్తున్నారట. అంతేకాదు.. మన బామ్మల కాలంలో వారు పాటించిన సౌందర్య చిట్కాల్ని తెలుసుకోవడానికి, వాటిని పాటించడానికి జెన్‌జీ ఆసక్తి చూపుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. ఇలా భవిష్యత్తులో తమ అందం విషయంలో ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా ఈ ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారట.

'నో ఫిల్టర్' సెల్ఫీలు! ఫెయిర్‌గా ఉండాలి.. నాజూగ్గా కనిపించాలి.. ఇలా అందం విషయంలో సమాజం కొన్ని ప్రమాణాల్ని నిర్దేశించింది. అయితే ఇవన్నీ 'టాక్సిక్' అంటూ కొట్టి పారేస్తున్నారు జెన్‌జీ అమ్మాయిలు. ఈ క్రమంలోనే తాము ఎలా ఉంటే అలా 'నో ఫిల్టర్' సెల్ఫీలు, ఫొటోలు పోస్ట్ చేయడం ఈ మధ్య ఎక్కువగా చూస్తున్నాం. అలాగే మొటిమలు, నల్ల మచ్చలు, జుట్టు రాలడం.. వంటి సౌందర్య సమస్యలకు కారణమయ్యే ఒత్తిడి, పీఎంఓఎస్, హార్మోన్ల మార్పులు.. వంటి వాటి గురించి బహిరంగంగా పంచుకోవడానికీ వారు వెనకాడట్లేదట. దీనివల్ల ఇలాంటి సమస్యలతో బాధపడుతోన్న చాలామందిలో తాము ఒంటరి కాదన్న భావనను రేకెత్తిస్తున్నారు. అందమంటే ఆత్మవిశ్వాసం అన్న ఆలోచనను వాళ్ల మనసులో నింపుతున్నారు. అయితే ఇంత పాజిటివిటీతో ఉన్నప్పటికీ ఎవరైనా సోషల్ మీడియాలో తమను బాడీ షేమింగ్, బ్యూటీ షేమింగ్ చేస్తే.. బాధపడకుండా, నిర్మొహమాటంగా వారిని అన్‌ఫాలో చేయడానికీ వీరు వెనకాడట్లేదట. ఇలా స్వీయ ప్రేమకు సిసలైన అర్థం చెబుతోంది జెన్‌జీ.

జుట్టుకు నూనె..

# మీరు ఎంత ప్రొటీన్ తీసుకుంటున్నారు?

## దేశంలో 70-80 శాతం మందిలో లోపం!

శరీర నిర్మాణంలో ప్రొటీన్‌ల పాత్ర కీలకం. దేహంలోని కణాలన్నింటికీ అవసరం. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రొటీన్ శరీరానికి చోదకశక్తి లాంటిది. అయితే, ప్రొటీన్ లోపంతో బాధపడేవారి సంఖ్య దేశంలో ఎక్కువవుతోందని పలు నివేదికలు హెచ్చరిస్తున్నాయి. రోజువారీ ఆహారంలో ఎంత ప్రొటీన్ తీసుకోవాలి, ఏయే పదార్థాల్లో లభిస్తుందనే విషయం చాలామందికి తెలియడం లేదంటున్నాయి. దేశవ్యాప్తంగా 70 నుంచి 80 శాతం ప్రజల్లో ఈ లోపం ఉండగా.., శాకాహారుల్లో మరింత ఎక్కువగా ఉందని గుర్తించారు. దీన్ని 'నిశ్శబ్ద పోషకాహార సంక్షోభం'గా పేర్కొంటూ.. ఆహారంలో కార్బోహైడ్రేట్లకే అధిక ప్రాధాన్యతనివ్వడం, ఆధునిక జీవనశైలి, జంక్‌ఫుడ్స్, మైదాతో చేసిన తినుబండారాలు తినడమే ఈ సమస్యకు ప్రధాన కారణమని పేర్కొంటున్నాయి.

దేశంలో ప్రొటీన్ లోపంపై ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్, ఇండియన్ మార్కెట్ రీసెర్చ్ బ్యూరో(ఐఎంఆర్‌బీ) తదితర సంస్థలు ఆసక్తికర విషయాలు వెల్లడించాయి. అవి..

నివేదికలు ఏం చెబుతున్నాయి?

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్(ఐసీఎంఆర్) ప్రకారం ప్రతి కిలో శరీర బరువుకు రోజుకి ఒక గ్రాము ప్రొటీన్ తీసుకోవాలి. సగటు భారతీయులు తీసుకునేది 0.8 గ్రాములే.ః ప్రపంచ జనాభాలో సగటున ఓ వ్యక్తి రోజుకి 68 గ్రాముల ప్రొటీన్ తీసుకుంటుండగా.. భారత్‌లో అది కేవలం 47 గ్రాములుగా ఉంది.

ఇండియన్ డైటెటిక్ అసోసియేషన్ ప్రకారం 84 శాతం శాకాహారులు, 65 శాతం మాంసాహారులు ప్రొటీన్ లోపంతో బాధపడుతున్నారు. పట్టణ ప్రాంతాల్లో 70–80 శాతం మంది రోజువారీ ఆహారంలో కావలసినంత ప్రొటీన్ తీసుకోవడం లేదు.

ప్రతి 10 మంది భారతీయుల్లో ఏడుగురు ప్రొటీన్ లోపంతో బాధపడుతున్నారు.

73 శాతం యువత అవసరమైన దానికంటే తక్కువ ప్రొటీన్ తీసుకుంటోంది.

మహిళలు ప్రత్యేకించి గృహిణుల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంటోంది.



ఎవరెవరికి.. ఎంతంటే? వయసు, లింగం, బరువు, చేసే పనుల ఆధారంగా రోజుకు ఎంత ప్రొటీన్ అవసరమనేది ఆధారపడి ఉంటుంది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ మార్గదర్శకాల ప్రకారం 1 నుంచి మూడేళ్లున్న పిల్లల్లో బరువు ఆధారంగా కిలోకు 1.05–1.2 గ్రా. ప్రొటీన్ అవసరం. 3 ఏళ్ల పిల్లల సాధారణ బరువు 14 కిలోలుంటే రోజుకు 14.7 నుంచి 16.8 గ్రా. ప్రొటీన్ ఇవ్వాలి. 4–8 ఏళ్లు(19 గ్రా.), 9–13 ఏళ్లు(34 గ్రా.), 14–18 వయసున్న అబ్బాయిలకు(52 గ్రా.), అమ్మాయిలకు(46 గ్రా.), 19–50 వయసున్న పురుషులకు(56 గ్రా.), మహిళలకు(46 గ్రా.), 50 ఏళ్లు, ఆపై ఉన్నవారికి 68–82 గ్రాములు అవసరం. శారీరక శ్రమ తక్కువగా ఉండేవారికి బరువు ఆధారంగా కిలోకు 0.8 నుంచి 1 గ్రాము ప్రొటీన్ అవసరం. రోజులో 7–8 గంటలు కూర్చొని పనిచేసే వారికి (సుమారు 60 కిలోలు) రోజుకు 48–60 గ్రాములు, ఒక వ్యక్తి (సుమారు 60 కిలోలు) రోజుకి కనీసం గంట వ్యాయామం, నడక, నిల్చొని పనిచేయడం, బరువులు ఎత్తడం చేస్తే 60–72 గ్రా., గర్భిణులు, బాలింతలకు రోజుకి అదనంగా 10–15 గ్రాములు అవసరం.

తీసుకోవాల్సినవి!

ప్రొటీన్లు రెండు రకాలు. యానిమల్ బేస్డ్, ప్లాంట్ బేస్డ్. మాంసాహారులు వారానికి 3 రోజులు యానిమల్ బేస్డ్, 3 రోజులు ప్లాంట్ బేస్డ్ ప్రొటీన్‌ను మార్చిమార్చి తీసుకోవాలి. గుడ్లు, పాలు, పెరుగు, చేపలు, చీజ్, మాంసం తదితర ఉత్పత్తులు నాణ్యమైన ప్రొటీన్ వనరులు. పప్పుధాన్యాలు, బాదం, వేరుశనగ, క్వినోవా, తృణధాన్యాలు, సోయా, జీడిపప్పు, వాల్‌నట్స్, గుమ్మడి, పొద్దుతిరుగుడు గింజలు, నువ్వులు, అవిసెగింజలు, డెయిరీ ఉత్పత్తులు. కొన్ని రకాల కూరగాయలు, పండ్లలోనూ ప్రొటీన్ లభిస్తుంది.

జీర్ణాశయ సమస్యలున్నవారు అవి తగ్గేంత వరకు పప్పులు, ధాన్యాలు తీసుకోకపోవడం మంచిది.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com